జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్


ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :96 పేజీలు 8 వెల : 5 గురువారం 01 జనవరి 2026







# ఏపీ తలపెట్టిన ప్రాజెక్టులను అడ్డుకున్నాం



హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టు ఆధారిత విస్తరణ ద్వారా గోదావరి నదీ జలాల్ని అక్రమంగా తరలించేందుకు ఏపీ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను అడ్డుకుని... తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు పరిపాలనపరమైన, న్యాయపరమైన చర్యలు చేపట్టామని నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు. గోదావరిలో తెలంగాణకు కేటాయించిన 968 టీఎంసీల వాటాను, భవిష్యత్తు ప్రాజెక్టుల విషయంలో తీసుకున్న చర్యలు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం సకాలంలో స్పందించడంతో ఏపీ ప్రతిపాదనలను కేంద్ర సంస్థలు తిరస్కరించాయని తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు వేయడం ద్వారా ఏపీ ఏకపక్షంగా ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నట్లు మంత్రి బుధవారం ఓ ప్రకటనలో వివరించారు. "పోలవరం-నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నాలు చేస్తోందని గుర్తించాం. ఆయా ప్రాజెక్టులు గోదావరి ట్రైబ్యునల్ ఉత్తర్వులకు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నిబంధనలకు విరుద్ధం. తొలుత ఆమోదించిన 80 టీఎంసీలకు మించి కృష్ణా? బేసిన్‌కు తరలిస్తోందని... తెలిసిన వెంటనే 2025 జనవరి 22న జలశక్తి శాఖకు, జూన్ 13, 16 తేదీల్లో జలశక్తి, పర్యావరణ శాఖలకు లేఖలు రాశాం. పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కృష్ణా?, గోదావరి నదీ నిర్వహణ బోర్డులు, సీడబ్ల్యూసీ, కేంద్ర జలశక్తి వద్ద అభ్యంతరాలు తెలిపాం. దీంతో పర్యావరణ నిపుణుల కమిటీ వీటిని పరిశీలించి... అంతర్రాష్ట్ర వివాదాలు, ట్రైబ్యునల్ నిబంధనల ఉల్లంఘనలతోపాటు సీడబ్ల్యూసీ అనుమతులు లేవని ఏపీ ప్రతిపాదనను వెనక్కు పంపించింది. జులైలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కృష్ణా?, గోదావరి బేసిన్‌లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ డిమాండ్ చేసింది. పోలవరం-బనకచర్లను ఎజెండాలో చేర్చడాన్ని వ్యతిరేకించింది. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం పోలవరం-నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టు పేరిట టెండర్లు పిలవడంతో అడ్డుకునేందుకు సుప్రీంకోర్టులో డిసెంబరు 16న పిటిషన్ దాఖలు చేశాం. పోలవరం-బనకచర్ల/ పోలవరం-నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టులు లేదా పోలవరం ఆధారిత విస్తరణ ప్రాజెక్టుల పనులు, టెండరు

# ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంచిన అచ్చన్న



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం అవ్వాతాతల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నందిగాం మండలం దీనబంధుపురంలో గత వైకాపా ప్రభుత్వం తొమ్మిది మంది లబ్దిదారులకు అన్యాయంగా నిలిపివేసిన పింఛన్లను కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన రోజు నుంచి ఇప్పటివరకు వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని లెక్కగట్టి రూ. 18 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్ల పంపిణీకే ఖర్చు పెట్టామన్నారు. పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు.



## రూ.3వేల కోట్ల ఆస్తిపన్ను వసూలే లక్ష్యం

**హైదరాబాద్ నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యం**

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్**

2లో..



## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

**డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు**

2లో..

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ



- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్ పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ

# కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**సిరిసిల్ల:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్దిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశారు. ఈ

# కాంగ్రెస్ ముక్త భారత్ కోసం కృషి

**మా తదుపరి లక్ష్యం తెలంగాణయే: బండి**



హైదరాబాద్: బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని



2లో..

## ఆస్తుల కోసమే కెసిఆర్ కుటుంబంలో పంచాయితీ

**పదేండ్ల కాలంలో పనిచేయకుండా అప్పులు చేశారు**

**ఎటిసి సెంటర్లకు మంత్రి వివేక్ శంకుస్థాపన**

ఉదయం

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్: రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఞాప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

# రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

వరంగల్: గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున వరంగల్-చింతలపల్లి రైల్వే స్టేషన్‌ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎస్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన ఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం. సుమారు (45) ఏళ్ల వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి అబ్బని కుంట మైసమ్మ దేవాలయం సమీపంలో గుర్తుతెలియని రైలు ఢీ కొట్టింది. మృతుడు బ్లాక్ అండ్ వైట్ షేడ్స్ జీన్స్ ప్యాంట్, వైట్ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు ఆధారాలు లభించలేదు. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ మార్చురీ గదిలో భద్రపరిచి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఎంజీఎం దవాఖానా మార్చురీలో గాని లేదా వరంగల్ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

## జనగామలో రోడ్డు ప్రమాదం

**విజయవాడకు చెందిన వ్యక్తి మృతి**

జనగామ:జనగామ- సూర్యాపేట జాతీయ రహదారిపై లింగాల గణపురం మండలం వడిచర్ల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని విజయవాడకు చెందిన సయ్యపురాజు, రాంప్రసాద్, లవ కుమార్, శరత్ కుమార్ రామగుండంలో జరిగిన ఈవెంట్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. వడిచెర్ల సమీపంలో జనగామ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపారు. ఈ క్రమంలో నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ డీసీఎంను గమనించకుండా ఎదురుగా వెళ్లి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కారులో ఉన్న విజయవాడ చెందిన సయ్యపురాజు విష్ణువర్ధన్ అలియాస్ బబ్లు(32) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా జనగామ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని జనగామ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భార్యపై అనుమానంతో హత్య

పల్నాడు: భార్యా, భర్తల మధ్య అనుబంధం రోజు రోజుకు క్షీణించిపోతోంది. అనుమానం పెనుభూతంగా మారుతోంది. కట్టుకున్న భార్యను మోసం చేసి వివాహేతర సంబంధాలు పెట్టుకున్న భర్తలు ఉన్నట్లే, భర్తలను మోసం చేస్తున్న భార్యలు కూడా ఉన్నారు. చిన్న చిన్న కారణాలతో దంపతుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుతున్నాయి. ఇక అనుమానం ఉన్న భార్యా,భర్తల సంగతి చెప్పక్కర్లేదు. అనమానం అనే రోగంతో భార్యను భర్త అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనలు ఇటీవల చాలానే చూశాం. ఇప్పుడు తాజాగా పల్నాడు జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది.

అనుమానానికి ఓ నిండు ప్రాణం బలైంది. పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట మండలం వేలూరులో భార్యను భర్త దారుణంగా హత్య చేశాడు. వేలూరులో సాల్మన్ రాజు, పుష్ప దంపతులు నివాసముంటున్నారు. అయితే పెళ్లైనప్పటి నుంచి భర్తకు భార్యపై అనుమానం ఉండేది. దీని కారణంగా ప్రతీరోజు ఇరువురి మధ్య గొడవలు జరిగేవి. అలాగే గత రాత్రి కూడా ఇదే విషయంపై దంపతుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కోపంతో ఊగిపోయిన భర్త సాల్మన్ రాజు భార్యపై అనుమానంతో పచ్చడి బండతో కొట్టాడు. తీవ్రంగా గాయపడిన పుష్ప అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు!



**మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు.**

కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.

లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిఫ్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య

తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ఫ్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

# యూరియా కష్టాలు



## ఆగని యూరియా కష్టాలు చల్లటి చలిలో క్యూలైన్లు

వరంగల్:యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.

# కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

**జనవరి 8న మంత్రివర్గ సమావేశం**

**కీలక అంశాలపై చర్చించే అవకాశం**

అమరావతి: కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అసలు దుర్యోధన,దుశ్శాసన మమతాయే

**మండిపడ్డ బిజెపి నేత సంబిత్ పాత్ర**

కోల్‌కతా:కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం

సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు.

బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస,

అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు.

ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. ఫెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి

ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

## శివలింగం ధ్వంసం కేసులో పురోగతి

**నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

అమలాపురం: ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగం ధ్వంసం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే కేసును చేధించి.. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగులతో వివాదాలే శివలింగం ధ్వంసానికి కారణమని తెలిపారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం కేసులో రామచంద్రపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఇంటి వద్ద ఆలయ ఉద్యోగులతో పంట కాలువ స్థలం వివాదం నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని వెల్లడించారు. ఆలయ పూజారి శివలింగానికి పూజ చేయడం చూసి రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కేసు పూజారి మీదకు వెళుతుందని పక్కా ప్రణాళికతో నిందితుడు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు.

## యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

**హైదరాబాద్ ,ఖమ్మంలో కేసులు నమోదు**

హైదరాబాద్:యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కోటపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి నాయకులు శివరామిరెడ్డి, శివారెడ్డి...

**కొలిమిగుండ్ల డిసెంబర్ 31(ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడు గ్రామంలో బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచన మేరకు టిడిపి సీనియర్ నాయకులు మూల శివరామిరెడ్డి, మూల శివారెడ్డి కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మూరబోయిన గురమ్మ అనే వితంతు మహిళకు కూడా వారు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం వి శివరామిరెడ్డి, ఎం శివారెడ్డి, వి.యన్ చౌడయ్య, మహిళా పోలీస్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర 2026 శుభాకాంక్షలు తెలిపిన డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



నూతన సంవత్సరం 2026 బద్వేలు నియోజకవర్గ ప్రజలందరికీ ఆనందాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు అందించే శుభప్రదమైన సంవత్సరంగా నిలవాలని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 నూతన సంవత్సరానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని, ప్రజలందరికీ దైవానుగ్రహం సంపూర?ంగా లభించాలని కోరారు. సమాజం మరింత మెరుగ్గా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సౌభాగ్యాలతో ప్రజల జీవితం వెలుగొందాలని అభిలషించారు. కొత్త సంవత్సరం ప్రజలకు కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, నూతన లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణనివ్వాలని తెలిపారు. అదేవిధంగా 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, జనవరి (ఒకటో తేదీ) బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీలోని తన స్వగృహంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు.లి

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే: కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసుర ప్రకాష్ రెడ్డి డోన్ నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే తమ అభిమానులకు ఆయన ఒక ముఖ్య సూచన చేశారు. ఆరాటోలకు పోకుండా తమ వద్దకు బుక్కులు, పెన్నులు, మొక్కలతో తమ వద్దకు వచ్చి తమ అభిమానాన్ని చాటాలని ఆయన సందరరేగా తెలుగుదేశం అభిమానులకు తెలియజేశారు. ఇవి పర్యావరణహితమని వీటిని ప్రోత్సహిస్తున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**బేతంచెర్ల, ఉదయం న్యూస్:**



బేతంచెర్ల మండలంలోని బలపాలపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 31వ తేదీ నా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి , కొలుములపల్లె గ్రామ వార్డు సచివాలయం వీఆర్వో రాంగోపాల్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్,విలేజ్ సర్వేయర్ మంజునాథ్,వెలేరే అసిస్టెంట్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ డాక్టర్ వినయ్ లు

ఈ కార్యక్రమంలో పాల్గొని పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి,ప్రజలతో మమేకమయ్యారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పెన్షన్ దారులందరికీ ముందుగా 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు,నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని వారు తెలిపారు. ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీ అండ,అని మన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని,ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని వారు స్పష్టం చేశారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో బలపాలపల్లె గ్రామంలోని 227 బూత్ ఇన్చార్జి రాచపోగుల ఈశ్వరయ్య,226 బూత్ కో కన్వీనర్ మంత్రి గురునాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి కోటేశ్వరయ్య,టి.మద్దిలేటి, ముద్దవరం శేఖర్,రాసిపోగుల శివన్నతలారి పుల్లయ్య లు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## ఆళ్లగడ్డ నాలుగు రోడ్ల కుడలిలో మైనార్టీల హక్కుల కోసం మౌన దీక్ష

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఈరోజు ప్రపంచవ్యాప్తంగా మైనారిటీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఆళ్లగడ్డ నాలుగు రోడ్ల కుడలిలో జేఏసీ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ వారితోపాటు సామాజిక, రాజకీయ, సంఘాలా ఆధ్వర్యంలోనాలుగు రోడ్ల కుడలిలో మౌన దీక్ష నిర్వహించారు.

భారత్,బంగ్లాదేశ్లలో మైనార్టీలపై హింసను ఖండిస్తూ, న్యాయవ్యవస్థలో సంస్కరణలు, మైనార్టీల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శాంతి సమాన హక్కుల కోసం ఐక్యంగా పోరాడుతామని ప్రజా సంఘాలు కులసంఘాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకుడు జిల్లా ఇన్చార్జి చంద్రశేఖర్,నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రమల చక్రవర్తి, మండల ఉపాధ్యక్షుడు బద్రి ప్రసాద్, ఎస్.డి. పి.ఐ పార్టీ నాయకుడు ఫక్రుద్దీన్, సిరివెళ్ల జేఏసీ నాయకుడు నిజాముద్దీన్, నూర్ భాషా, ఆళ్లగడ్డ జేఏసీ నాయకుడు బైక్ మెకానిక్ నూర్ భాషా, దస్తగిరి ఆళ్లగడ్డ కన్వీనర్ మూల ప్రభాకర్ వీరితోపాటు అధిక సంఖ్యలో మహిళలు కూడా పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తాలూకా బాడీ సమావేశం

**ఉట్టేజిత ఆత్మకూరు**



ఆత్మకూరు:- ఈరోజు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్లూరి పెద్ద మస్తానయ్య సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గారి ఆఫీస్ ఆత్మకూరు నందు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తాలూకా బాడీ సమావేశము కల్లూరి పెద్ద మస్తానయ్య తాలూకా అధ్యక్షుడు గారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది ఈ సమావేశం నందు 1.2026 సభ్యత్వము అన్ని డిపార్ట్మెంట్లలో ఇవ్వాలని నిర?యం తీసుకోవడం అనేది 2. అన్ని డిపార్ట్మెంట్లలో ఏమైనా సమస్యలు ఉంటే ఆత్మకూరు బాడీ సమస్యలను తీర్చాలని, జిల్లా సమస్యలు ఉంటే జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప వారి దృష్టికి తీసుకొని వెళ్లాలని, రాష్ట్రస్థాయి సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యనారాయణ సార్ గారి దృష్టికి తీసుకువెళ్లాలని బాడి నిర?యించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు ఆత్మకూరు బాడి జనరల్ సెక్రెటరీ సి.చంద్రశేఖర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి శ్రీనివాసులు మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేల్పనూరు, ట్రెజరర్ వై వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఎస్ ఆర్ బి సి సబ్ డివిజన్-2 కరివేన వైస్ ప్రెసిడెంట్ పి ప్రసాద్ రావు, సెరికల్చర్ డిపార్ట్మెంట్ ఎం జనార్దన్ రావు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఎస్.కె ఎన్ జుబేదాబేగం మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక కేంద్రం గోకవరం, ఎం రసూల్, సిరి కల్చర్ డిపార్ట్మెంట్ పద్మావతి, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ పి భారతమ్మ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ డి నాగ దస్తగిరి సిరి కల్చర్ డిపార్ట్మెంట్ మరియు సభ్యులు పాల్గొన్నారు.



## 10.25 లక్షలు పలికిన తలనీలాల వేలం పాట

**పెరవలి రంగనాథ స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి వీరయ్య.**

**మద్దికేర:ఉదయం న్యూస్:**

మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామం నందు వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పెరవలి రంగనాథ స్వామి ఆలయానికి సంబంధించి ఆలయ కార్యనిర్వాహణాధికారి వీరయ్య, పాలకమండలి చైర్మన్ పారా రవి,పాలక మండల సభ్యుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ అధికారి వెంకటేష్ సమక్షంలో బుధవారం రోజున బహిరంగ తలనీలాల వేలం పాటను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పోటా పోటీగా జరిగిన రంగనాథ స్వామి తలనీలాల వేలంపాటలో అనంతపురానికి చెందిన మారెన్న 10 లక్షల 25 వేల రూపాయలకు వేలం పాటను పాడి తలనీలాలు పోగు చేసుకునే హక్కును కైవసం చేసుకున్నట్లు కార్యనిర్వహణ అధికారి వీరయ్య తెలియజేశారు.అనంతరం పర్యవేక్షణ అధికారి వెంకటేష్ మారెన్న కు ఆలయం తరుపున ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కోమండూరి రంగనాథ ఆచార్యులు,గిరి స్వామి,పాలక మండల సభ్యులు,దేవస్థాన సిబ్బంది రాఘవేంద్ర,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు, మద్దికేర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు ముందస్తు పెన్షన్ల పంపిణీ.

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు మండల కేంద్రం లో ముందసు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి పలు వీధులలో పర్యటించి సచివాలయం సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు .వికలాంగులు వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ఇంటింటికి వెళ్లి పెన్షన్ల ను సకాలంలో అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది.ప్రభుత్వం 2026 ,బిజనవరి నెల ఒకటో తేదీన పంచవలసిన పెన్షన్ డిసెంబర్ 31వ తేదీన ముందస్తు ముందస్తు పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి పథకం పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 214 బూత్ ఇంచార్జ్ సయ్యద్ బషీర్

సిద్దిక్ .వసీం.అక్రమ్.గాని ఫిదాహూసేన్. యన్అపల్

తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

అమరావతి: కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి.

## ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్ట్‌లు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.

లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య

తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

## అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

అమరావతి అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాలట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక పక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ

నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని

# ఇక సెలవు వెళ్తొస్తా...

## నా తప్పులు వుంటే క్షమించండి 2025 సంవత్సరం మనోగతం

అందరికీ నమస్కారమండీ...

నేను 2025 సంవత్సరాన్ని.మరి కొద్ది గంటలలో మీ నుండి దూరమైపోతున్నాను.నేను ఏమి చేసాను..ఎలా చేసాను మీ అందరికీ తెలిసిందే. అయినా నా బాధ్యతగా కొన్ని విషయాలు మీతో పంచుకుంటున్నాను.ఊసుపోక పాతవన్నీ తెవ్వుకోవడం ఎందుకు మీమంతా కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పే పనిలో ఉంటే.. అని విస్సుకోకండి.మీరు కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పడమే కాదు నాకు కూడా వీడ్కోలు చెబుతారని తెలుసు.నేను రాష్ట్రానికి, దేశానికి, ప్రపంచానికి ఏమి చేశానో చెప్పదలుచుకోలేదు. నన్ను ఎంతో ఆదరించి,ప్రేమానురాగాలు పంచిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గురించి మాత్రమే తెలియజేస్తాను.

"గడిచిన క్షణం.. విడిచిన బాణం" తిరిగి రాదంటారు. ఈ సూత్రాన్ని నేను వచ్చిన మరుక్షణం నుంచి పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకున్నాను. నా హయాంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని ఎన్నో దేవుళ్ళకు మొక్కుకుంటూ సరిగ్గా గత ఏడాది ఇది రోజు అర్ధరాత్రి మీరందరూ ఘన స్వాగతాల మధ్య మీ ముందుకు వచ్చాను. అక్టోబర్ మూడో వారం వరకు నా జీవితం బాగానే సాగింది. అప్పుడే అసలైన ముసలం ఎదురైంది పెంథా తుఫాను రూపంలో. ఈ తుఫాను నా జీవితంలో మాయని మచ్చగా మిగిలిపోతుంది అనుకున్నాను. మునిపెన్నడూ లేని విధంగా గోదావరి తీరం ఈ తుఫాను తాకిడికి అతలాకుతులమైపోయే ప్రమాదం ఉందని కూటమి ప్రభుత్వం ముందు నుంచి హెచ్చరిస్తూ వచ్చింది. ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. ప్రజల్లో ఎక్కలేని అలజడ నెలకొంది. ఏ క్షణం ఏం జరుగుతుందనే భయం గుప్పెట్లో కాలం గడిపారు. కాని అదృష్టం కలిసి వచ్చి ఆ తుఫాను పెను ప్రమాదం లేకుండా తీరం దాటింది. ఆ సమయం లో నేను పడ్డ ఆవేదన మాటల్లో చెప్పలేను. ఈ తుఫాను ముప్పు నుంచి తప్పించాలని ఎందరో దేవుళ్ళను వేడుకుంటూనే ఉన్నాను. ఎందుకంటే నేను వెళ్ళిపోయినా కాని దశాబ్దాలు తరబడి నన్ను తిట్టుకుంటూనే ఉంటారు. అలాంటి దాంట్లో మా అక్క 1996 ఉంది. గోదారి జిల్లా వాసులు తనని ఏ విధంగా తిట్టుకుంటారో కొత్తగా చెప్పనవసరం లేదు. ఎవరైనా అంతే భారీ నష్టం జరిగితే ఎలా మర్చిపోగలరు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ తుఫాను సహాయక చర్యలు చేపట్టడంలో మంచి మార్కులు సాధించారని చెప్పవచ్చు.

నా హయాంలో అందరూ సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పడం భావ్యం కాదు. చాలామందికి నష్టం జరిగి ఉంటుంది. అలాగని నన్ను అదే పనిగా తిట్టుకుంటూ ఉండి పోకండి.నష్టం జరిగినప్పుడు తిట్టుకోకపోతే ఏమిచేస్తామంటూ కోప్పడకండి. నా సమయంలో జరిగిన నష్టాలకు కారణాలు వెతికి సరిదిద్దుకునే ఏర్పాట్లు చేసుకోండి. అప్పుడే జీవితం సజావుగా సాగుతుంది.ఇది నేను చెప్పడం కాదు.మన జిల్లాకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు గారు,గరికపాటి నరసింహారావు గారు చెబుతూనే ఉన్నారు. మధ్యలో వాళ్ళు ఎందుకు అనకండి. వాళ్ళ మనకు దిక్సూచిగా భావించండి.వారి నాలుకపై భాగవత, రామాయణాలు నాట్యం చేస్తాయి. అటువంటి మహనీయులు మన కాలంలో ఉన్నందుకు గర్వపడాలి. ఎందరో కఠినాత్ముల మనసుల్లోకి వారి ప్రవచనాలు చొచ్చుకెళ్లి మంచి మనుషులుగా మార్చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వాళ్లు అంత గొప్ప వాళ్ళని చెప్పడానికి ఏమాత్రం వెనకడుగు వేయను. మన తర్వాత తరాల వారు కూడా వారిద్దరిని పూజించే విధంగా వారు ప్రవచనాలు ప్రత్యక్షంగానో, సోషల్ మీడియా ద్వారానో ప్రజలకు చేరుతున్నాయి.

ఇక నేను వెళుతూ వెళుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న రంపచోడవరం, చింతూరు డివిజన్లను విడదీసి పోలవరం పేరుతో రంపచోడవరం కేంద్రంగా కొత్తగా జిల్లాను ఏర్పాటు చేయగలిగాను. ఇది ఆ ప్రాంత గిరిజనులకు ఎంతో సౌకర్య వంతంగా మారుతుందని చెప్పవచ్చు.అలాగే నాలుగేళ్లుగా పోరాడుతున్న మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేశాను. అలాగే కాకినాడ డివిజన్లో ఉన్న సామర్లకోటను తీసుకెళ్లి పెద్దాపురంకు అప్పగించాను.నేను వెళ్లిపోతూ జిల్లాకు కొత్త రూపును తీసుకొచ్చాను.

ఇక రాజకీయాల విషయంలోకి వస్తే మార్చిలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కోనసీమ ప్రాంతానికి చెందిన కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారు గెలుపొందారు. అలాగే రాజమహేంద్రవరం చెందిన రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు గారు ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవిని దక్కించుకున్నారు.

ఇక నన్ను నూతనంగా ఉపాధ్యాయ బాధ్యతలు చేపటిన వారెవరు మర్చిపోరు. ఎందుకంటే సుదీరెకాలం తర్వాత ఈ పోస్టులులను కూటమి ప్రభుత్వం తీసింది. దీంట్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అనేకమంది ఉపాధ్యాయులుగా విధుల్లోకి చేరారు. అలాగే కానిస్టేబుల్ పోస్టుల్లో కూడా చాలామంది చేరారు. వారంతా కూడా నన్ను జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు. ఇక డిప్యూటీ సీఎం గా ఉన్న పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన పంచాయతీరాజ్ శాఖ సంస్కరణలలో అనేకమంది అధికారులు, ఉద్యోగుల జీవితాలు నా హయాంలో మారాయి.ఎన్నో ఏళ్లుగా పెండ్డింగ్‌లో ఉన్న అనేక మందికి పదోన్నతులు వచ్చాయి.వారంతా నన్ను ఖచ్చితంగా గుర్తు పెట్టుకుంటారు.ఇక చివరగా మహిళలలు నన్ను అస్సలు మర్చిపోరు.ఎందుకంటే వాళ్లకు స్త్రీ శక్తి పథకం తీసుకొచ్చి ఉచితంగా ఆర్టీసి బస్సులో ప్రయాణించే అవకాశం కల్పించాను కదాండి అందుకండి.

నేను వెళ్ళిపోతూ మా చెల్లెలు (2026)కు బాధ్యతలు అప్పగించే సమయంలో మీ అందరి గురించి చెబుతాను. నా కాలంలో ఎదుర్కొన్న అనుభవాలను తనతో పంచుకుంటాను.మీ మంచి తనం,ప్రేమాభిమానాలు,గౌరవ మర్యాదలు,ఆథిద్యం,ఇక్కడ అంద చందాలు,ప్రముఖ దేవరాయలు,వాటి విశిష్టతలు వంటి విషయాన్ని పూస గుచ్చి నట్లు చెప్పి మిమ్మల్ని అందర్నీ బాగా చూసుకోమని చెబుతానండి.ఒకేనాండి.ఇక వెళ్లెస్తా సెలవు.

ఇట్లు
లికాలగమనంలో కలసాపోయే
మీ...2025 సంవత్సరంలి
????????

## బనగానపల్లెలో నూతన ఆర్డీవో కార్యాలయం ప్రారంభం

**బనగానపల్లె, డిసెంబర్ 31:**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన బనగానపల్లి రెవెన్యూ డివిజన్ బుధవారం నుంచి అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు డోన్ రెగ్యులర్ ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న నరసింహులు బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నూతన రెవెన్యూ ఆర్డీవో కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లెను నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటుకు ఎంతో ఏర్పాటుకు ఎంతగానో కృషిచేసిన రాష్ట్ర ఆర్ అండ్ బీ బిశాఖ మాత్యులు బీసీ జనార్ధనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిందని అన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో 5 మండలాలు,

**118 రెవెన్యూ గ్రామాలు, 102 గ్రామ పంచాయతీలు,**

2011 జనాభా లెక్కల ప్రకారం 2,91,13 వేల జనాభా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా, సక్రమంగా అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములు కాపాడుతూ,రైతుల భూ సమస్యలు సక్రమంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్లోని తహాశీల్దార్ల,సిబ్బంది సహకారంతో బనగానపల్లె రేవిన్యూ డివిజన్ ను జిల్లాలో అభివృద్ధి, అగ్రగామిగా ఉండేలా కృషి ముందు ఉండేలా కృషి చేస్తానని ఆర్డీవో అన్నారు.కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిచ్చిన ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



కాంగ్రెస్ పార్టీలో చేరిన తాటిపాముల సర్పంచ్ మరియు వార్డు సభ్యులు.సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ సర్పంచ్ శిరీష మద్దిలేటి వార్డు సభ్యులు రేణుక సురేష్, ఆంజనేయులు, అలివేలమ్మ లు, మండలాధ్యక్షులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో స్థానం ఉంటుందని స్వేఛగా ఉండవచ్చునని ఎమ్మెల్యే వారికి సూచించారు.సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ.స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తను సర్పంచ్ గా గెలుపొందానని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై, గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, నేడు పలువురు వార్డు సభ్యులతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శిరీష మదిలేటి పేర్కొన్నారు.10 సంవత్సరాలు %దీ=హా% పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్లో చేరిన 80 మంది %దీ=హా% నాయకులు.తాటిపాముల గ్రామానికి చెందిన 80 మంది %దీ=హా% నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో %దీ=హా% గ్రామ మాజీ అధ్యక్షులు వెంకటస్వామి, బాబు, చక్రవర్తి, వై రాములు తో పాటు మరో 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిలేటి %చీఖ×% బాలరాజు, ఎల్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ లో కీలక ముందడుగు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ.ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ తామస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**






2025 సంవత్సరంలో బాలల పరిరక్షణ లో వనపర్తి మరియు జోగులాంబ గద్వాల మరియు మహబూబ్నగర్ జిల్లాలు గణనీయమైన పురోగతిని సాధించాయి.
ఈ మూడు జిల్లాల్లో బాల్యవివాహాలను నిర్మూలించడానికి బాలికల తల్లిదండ్రులతో అండర్ టేకింగ్ తీసుకోవడం జరిగింది
గణనీయమైన సంఖ్యలో పిల్లలు బాల కార్మిక వ్యవస్థనుండి మరియు మానవ అక్రమ రవాణా నుంచి రక్షించబడ్డారు.

జిల్లా యంత్రాంగం మరియు సంబంధిత శాఖ అధికారులతో కలిసి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ బాల్య వివాహాలను నిర్మూలించుటకు మరియు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించుటకు విశేషమైన కృషి చేస్తున్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ 2025 జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లా యంత్రాంగం తో కలిసి వనపర్తి జిల్లాలో 74 మంది మరియు జోగులాంబ గద్వాల జిల్లాలో 75 మంది మరియు మహబూబ్నగర్ జిల్లాలో 102 మంది చిన్నారులను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది. 2026 జనవరి 1 నుండి ప్రారంభమయ్యే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో కూడా జిల్లా యంత్రాంగం తో కలిసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కీలకపాత్ర పోషించి బాల కార్మికులు లేని జిల్లాలుగా వనపర్తి మరియు జోగులాంబ గద్వాల్ మరియు మహబూబ్నగర్ జిల్లాలను మారుస్తామని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చెన్నమ్మ తామస్ పునరుదాటించారు

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (%జీ=జ%)' అనే నెట్‌వర్క్‌లో దేశంలోనే అతిపెద్ద బాలల రక్షణ భాగస్వామి.
ఈ నెట్‌వర్క్‌లో దేశవ్యాప్తంగా 451 జిల్లాల్లో 250కిపైగా ఎన్‌జీఓలు పిల్లల హక్కులను కాపాడేందుకు మరియు పిల్లలపై జరిగే నేరాలను నివారించేందుకు పనిచేస్తున్నాయి. 'నివారణ (%భాతీవజవత్ఆశీఅ%), రక్షణ (%భాతీశీవష్ఆశీఅ%), న్యాయ చర్య (%భాతీశింవఛబ్ఆశీఅ%)' అనే 3%భా% నమూనా ప్రకారం పనిచేస్తూ, జనవరి 2025 నుండి ఇప్పటివరకు ఈ నెట్‌వర్క్ 1,98,628 బాల్య వివాహాలను అడ్డుకొని, 55,146 మంది పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించింది. దేశవ్యాప్తంగా రక్షించబడిన అక్రమ రవాణా బాధితుల్లో 40,830 మంది బాలురు, 14,316 మంది బాలికలు ఉన్నారు. మొత్తం 42,217 బాలల అక్రమ రవాణా కేసులు నమోదు చేయబడ్డాయి.
సమన్వయంతో కూడిన చర్యల ప్రభావంపై మాట్లాడిన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ, "బాలల రక్షణ పరంగా 2025 సంవత్సరం మాకు మైలురాయి లాంటిది. జిల్లా పరిపాలన, పోలీస్ అధికారులు, గ్రామ పంచాయతీలు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం వల్ల భూమి స్థాయిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పిల్లలు మన సమాజంలో అత్యంత అసహాయ వర్గం. వారిని రక్షించడం ఎంతో కీలకం అయినప్పటికీ, అది మొదటి అడుగు మాత్రమే. వారి పునరావాసం, తిరిగి పాఠశాలలకు పంపించడం, మరియు పేదరికం, బాల కార్మికత్వం, బాల్య వివాహాల చక్రాన్ని విరిచేందుకు బలహీన కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా మద్దతు అందించడం అత్యంత అవసరం."
దేశవ్యాప్తంగా ఉన్న ఇతర %జీ=జ% భాగస్వాములతో కలిసి, ఈ ఎన్‌జీఓ 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించటం, బాల కార్మికత్వం నుంచి పిల్లలను రక్షించటం, అలాగే శ్రమ, వివాహం మరియు వేశ్యావృత్తి కోసం జరిగే అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర బాలల అక్రమ రవాణా కేసులను గుర్తించటంపై తీవ్రంగా పనిచేస్తోంది. ఈ నెట్‌వర్క్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహా వివిధ చట్ట అమలు సంస్థలతో సమీపంగా పనిచేస్తూ, తక్షణ జోక్యం కోసం బలమైన నెట్‌వర్క్ మద్దతుపై ఆధారపడుతోంది.
ప్రతి మతంలో వివాహాలను నిర్వహించేది మత పెద్దలే కావడం వల్ల, బాల్య వివాహం శిక్షార్హమైన నేరమని, ఎటువంటి మతం లేదా విశ్వాసం ఈ నేరాన్ని సమర్థించదని తెలియజేయడానికి దేశవ్యాప్తంగా మూడు లక్షలకు పైగా వివిధ మతాలకు చెందిన మత నాయకులను ఈ నెట్‌వర్క్ భాగస్వాములుగా చేసుకుంది. జిల్లాలోని అనేక మత ప్రదేశాల్లో బాల్య వివాహాలకు అనుమతి లేదని ప్రకటించే పోస్టర్లు ఏర్పాటు చేయబడ్డాయి. 'బాల్ వివాహ ముక్త భారత్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల గట్టి ప్రచార కార్యక్రమంలో జిల్లా పరిపాలనతో కలిసి పనిచేస్తూ, వివాహాలకు సేవలు అందించే క్యాటరర్లు, టెంట్ సరఫరాదారులు, దర్జీలు వంటి కీలక వ్యక్తులను చేరుకొని బాల్య వివాహాల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.

## అంతర్ రాష్ట్ర బ్యాగ్ లిఫ్టింగ్ ముఠా అరెస్ట్ - రూ. 75 లక్షల బంగారు, వెండి నగలు స్వాధీనం

(కడప జిల్లా పోలీసుల సంచలన విజయం)

**స్వాధీనం చేసుకున్న వాటిలో 507 గ్రా. బంగారు ఆభరణాలు, ఒకటిన్నర కిలో వెండి, రూ. 4 లక్షల విలువైన కారు, రూ. 61,000 నగదు, మొబైల్ ఫోన్లులిమీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లాలో బస్సులు, బస్సు స్టాండ్లు ఆటోలలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకొని బ్యాగ్ లిఫ్టింగ్‌కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను యర్రగుంట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో భారీగా దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మంగళవారం స్థానిక పెన్నార్ పోలీస్ కానారేన్స్ హాలులో మీడియా సమావేశంలో తెలిపారు.స్వాధీనం చేసుకున్న దొంగ సొత్తువివరాలు: ( సుమారు రూ. 75 లక్షల విలువ)సుమారు 507 గ్రాముల బంగారు ఆభరణాలుసుమారు 1½ కేజీ వెండిరూ. 61,000 నగదుసుమారు రూ. 4 లక్షల విలువైన కారునేరాలకు ఉపయోగించిన మొబైల్ ఫోన్లుఈ కేసులో మొత్తం 9 మంది అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేశారు.తోండా పోసమ్మ, , గోకవరం, తూర్పు గోదావరి జిల్లా.తోండా పోతురాజు, , గోకవరం, తూర్పు గోదావరి జిల్లా.రవుల లక్ష్మి ఏ అంబటి సీత ఏ పిచ్చి లక్ష్మి, భర్త: కొండయ్య, డ్రైవర్ల కాలనీ, గోకవరం, తూర్పు గోదావరి జిల్లా.కవీటి అరుణ, పులివెందుల పట్టణం.పాల శ్రీకాంత్, నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం, పాల సుమతి, నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం, ప్రస్తుతం నివాసం: 9-42, పాలెం, వాటర్ ప్లాంట్ సమీపంలో, వడ్లమూడి గ్రామం, చెబ్రోలు మండలం.పాల వంశీ, స్వగ్రామం: నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం, నాగళ్ల శివకుమార్, ఏలేశ్వరం, తూర్పు గోదావరి జిల్లా.పాల ప్రేమ్ కుమార్, తండ్రి: శ్రీకాంత్, స్వగ్రామం: నరసింగాపురం గ్రామం, రాజుగారికుంట, పిఠాపురం మండలం,
నేర విధానం (మోడ్ ఆఫ్ ఆపరేషన్):లిపోలీసుల విచారణలో, ఈ ముఠా సభ్యులు బస్సులు మరియు ఆటోలలో ప్రయాణికుల్లా కలిసి ప్రయాణిస్తూ, ఒకరు టికెట్ తీసుకున్నట్టు నటించడం, మరొకరు మాటలతో దృష్టి మళ్లించడం ద్వారాప్రయాణికులను ఏమరపాటు గురిచేసి, వారి బ్యాగుల్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు, పర్సులు, బాక్సులు దొంగిలిస్తున్నట్లు వెల్లడైంది. దొంగతనం అనంతరం, మధ్యలో దిగిపోయి, వెనుక వస్తున్న తమ కారులో ఎక్కి, అనుమానం రాకుండా గుడుల వద్దకు వెళ్లి విశ్రాంతి తీసుకునే పద్ధతిని అనుసరించేవారని తెలిపారు.నేరాలు చేసిన ప్రదేశాలు:యర్రగుంట్ల, ముద్దనూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు, పోరుమామిళ్ల, కలసపాడు, పులివెందుల, తాడిపత్రి, మద్దిమడుగు, విజయవాడ తదితర ప్రాంతాల్లో ఈ ముఠా బ్యాగ్ లిఫ్టింగ్‌లకు పాల్పడింది.నేరస్థులు దొంగలించిన బంగారంలో కొంత భాగాన్ని తమ ప్రాంతాల్లో పరిచయాల ద్వారా అమ్మడం మరియూ తాకట్టు పెట్టడం చెస్తుంటారు. మిగిలిన బంగారాన్ని తమ వద్దే దాచుకున్నారుఈ క్రమంలో నేరస్థులు దొంగలించిన బంగారంలో కొంత భాగం రాజమండ్రి నందు గల జెట్టి జ్యువెలర్స్ షాప్ నందు తాకట్టు పెట్టినట్లు తెలిసినది. తదుపరి విచారణలో సదరు బంగారాన్ని స్వాదీనం చేసుకోవడం జరుగుతుంది.కేసుల వివరాలు:ప్రస్తుతం ఈ ముఠాపై మొత్తం 23 కేసులు ఛేదించడం జరిగిందని జిల్లా ఎస్.పి గారు తెలిపారు.గత పది సంవత్సరాలలో గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, నంద్యాల, తూర్పు గోదావరి, కాకినాడ, బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ప్రకాశం, రాజమహేంద్రవరం, అనంతపురం తదితర జిల్లాల్లో అనేక కేసులు నమోదయ్యాయి.పోషమ్మ %--% సుమారు 15 కేసులుపోషమ్మ భర్త పోతురాజు %--% సుమారు 42 కేసులురావుల లక్ష్మి ఏ అంబటి సీత ఏ పిచ్చి లక్ష్మి %--% సుమారు 10 కేసులు
కావేటి అరుణ %--% 1 కేసుపాల శ్రీకాంత్ ఏ స్వామి %--% 1 కేసుఅరెస్టు వివరాలు:జిల్లాలో జరుగుతున్న బ్యాగ్ లిఫ్టింగ్ ఘటనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన జమ్మలమడుగు పోలీసులు, జిల్లాలో జరుగుతున్న బస్సులలో మరియు ఆటోలలో ప్రయాణికులకు చెందిన విలువైన వస్తువులు డబ్బులు దొంగతనాల పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. రాజశ్రీ కడప జిల్లా ఎస్.పి శ్షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, జమ్మలమడుగు డి.ఎస్.పి పర్యవేక్షణలో కేసు దర్యాప్తులో యర్రగుంట్ల పోలీస్ స్టేషన్ ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని యర్రగుంట్ల మండలం, ముద్దనూరు %--% కడప మెయిన్ రోడ్డు, వలసపల్లె క్రాస్ వద్ద నిన్నటి దినం పట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఈ పోలీసు బృందాలకు రివార్డ్ లు ఇచ్చి అభినందించారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పేదల సేవే పరమావధిగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిప్రజాసేవే పరమావధిగా తమ ఇంటి ముందుకొచ్చిన అభిమాన నేతకు జననీరాజనాలు పలికిన ప్రజలుబద్వేల్ మున్సిపాలిటీ 21,22 వార్డులో గాంధీనగర్లో ప్రతి నెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేసి, ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

## బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ కీలక భేటీ చర్చించిన అంశాలివే:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




బీఆర్ఎస్ నేతలతో మాజీ సీఎం-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. నందినగర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ప్రధానంగా పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు సంబంధించి అసెంబ్లీ వేదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టాలన్నదే బీఆర్ఎస్ వ్యూహం.
ఇందులో భాగంగానే ఈ అసెంబ్లీ సమావేశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ విషయంలో గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని, ఈ ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టి కేవలం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను మాత్రమే నిర్మించిందని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపణ. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో అటు కృష్ణా?, ఇటు గోదావరి రెండు నదులపై చేపట్టిన ప్రాజెక్టులు, నీటి వాటాలు పరిష్కరించామని ఆ పార్టీ చెప్పుకొస్తోంది.
ఇదే విషయంపై కొద్ది రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం మధ్య మాటల యుద్ధం వ్యక్తిగత దూషణలకు దారి తీసింది. వీటన్నింటికీ అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ గట్టి పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగానే కేసీఆర్‌తో కేటీఆర్, హరీష్ రావు, ఇతర నాయకులు సమావేశమయ్యారు. ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది?ప్రభుత్వం చెప్పే ప్రతీ అంశంపై సమాధానంతో సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పార్టీ నేతలకు కేసీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది.

# మీకు రోజూ తగినంత కాల్షియం అందుతుందా

## ఎవరెవరికి ఎంత కాల్షియం కావాలో తెలుసుకోండి.!

DR%. వి.శ్రావణ్ కుమార్
మెడికేర్ హాస్పిటల్ కోహెడ



కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్

మన శరీరానికి అవసరమైన ముఖ్యమైన మినరల్స్‌లో కాల్షియం ఒకటి. ఇది ఎముకలను ద ృఢంగా ఉంచుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. కాల్షియం ఉన్న ఆహారాలను తీసుకుంటేనే మనకు కాల్షియం బాగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇక పెద్దల్లో సుమారుగా 1200 నుంచి 1400 గ్రాముల కాల్షియం ఉంటుంది. ఇది 99 శాతం వరకు వారి ఎముకలు, దంతాల్లోనే ఉంటుంది. మిగిలిన 1 శాతం శరీరంలోని ఇతర భాగాల్లో ఉంటుంది. కనుక ఈపాటికే మీకు అర్థమైపోయి ఉంటుంది. ఎముకలకు ఎంతగా కాల్షియం కావాలో. కనుక కాల్షియం ఉండే ఆహారాలను రోజూ తీసుకోవాలి.

కాల్షియం కేవలం ఎముకలు, దంతాలను ద ృఢంగా, ఆరోగ్యంగా ఉంచడమే కాదు. పలు ఇతర పనులకు కూడా అవసరం అవుతుంది. దీని వల్ల గుండెకు మేలు జరుగుతుంది. గుండె కొట్టుకునే వేగం నియంత్రించ బడుతుంది. కండరాల పనితీరుకు అవసరం అవుతుంది. మెదడు ఆలోచించేందుకు, శరీర పెరుగుదలకు కూడా కాల్షియం అవసరం అవుతుంది.

పెద్దలకు రోజుకు సుమారుగా 800 మిల్లీగ్రాముల మేర కాల్షియం కావాలి. అదే యువత, గర్భిణీలు, మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు రోజుకు 1200 మిల్లీగ్రాముల కాల్షియం అవసరం. అయితే కాల్షియం సులభంగా లభించాలంటే అవి ఉన్న ఆహారాలను రోజూ తినాలి. ముఖ్యంగా మనకు కాల్షియం నువ్వుల్లో అధికంగా లభిస్తుంది. వీటిని గుప్పెడు మోతాదులో రోజూ పెనంపై కాస్త వేయించి తినాలి. లేదా నువ్వులు, బెల్లంతో తయారు చేసే నువ్వుల లడ్డూను రోజుకు ఒకటి తిన్నా చాలు..మనకు కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. ఇది ఎముకలను ద ృఢంగా మారుస్తుంది.

ఇక కాల్షియం మనకు ఇతర ఆహారాల్లోనూ అధికంగా లభిస్తుంది. అంజీర్ పండ్లు, రాజ్మా, ఆవాలు, పాలు, డ్రైఫ్రూట్స్,నట్స్, ములగ ఆకు నారింజలు, రొయ్యలు, గుడ్లు, పెరుగు వంటి ఆహారాలను తరచూ తీసుకుంటుంటే కాల్షియం బాగా లభిస్తుంది. దీంతో కాల్షియం లోపం రాకుండా చూసుకోవచ్చు. ఇక మనం తినే ఆహారాల్లో ఉండే కాల్షియంను శరీరం సరిగ్గా శోషించుకోవాలంటే అందుకు "విటమిన్ డి" అవసరం అవుతుంది. కనుక కేవలం కాల్షియం మాత్రమే కాదు. విటమిన్ డి కూడా సరిగ్గా లభించేలా చూసుకోవాలి. ఇందుకు గాను ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య సుమారుగా 20 నిమిషాల పాటు శరీరానికి ఎండ తగిలేలా ఉండాలి. దీంతో మన శరీరం విటమిన్ డిని దానంతట అదే తయారు చేసుకుంటుంది. ఇది కాల్షియం శోషణకు అవసరం అవుతుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొవ్వును కరిగిస్తుంది. కనుక కాల్షియం పొందాలంటే విటమిన్ డి కూడా లభించేలా చూసుకోవాలి.

విటమిన్ డి మనకు రోజుకు 10 నుంచి 20 మైక్రోగ్రాములు లేదా 400 నుంచి 800 ఐయూ మేర అవసరం అవుతుంది. ఇది సూర్య రశ్మితోపాటు పుట్టగొడుగులు, నారింజ పండ్లు, మాంసం, గుడ్లు, పాలు వంటి ఆహారాల ద్వారా లభిస్తుంది. కనుక విటమిన్ డి, కాల్షియం రెండూ సమపాళ్లలో అందినప్పుడే మన శరీరంలో ఎముకలు ద ృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. కనుక ఇవి రెండూ అందేలా చూసుకోవాలి. దీంతో అనేక ప్రయోజనాలు కూడా కలుగుతాయి..మెడికేర్ హాస్పిటల్ కోహెడ-%ఱ=%.వి. శ్రావణ్ కుమార్ తెలిపారు.

# హైదరాబాద్ చుట్టూ 4 సింహాలు

### విస్తరణతో పెరిగిన నగరం బలోపేతమైన పోలీసు వ్యవస్థ

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



జిహెచ్ఎంసి విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే అతి పెద్ద నగరంగా అవతరించింది వేగంగా పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నగర పరిధి, భవిష్యత్ అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ నాలుగు పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణకు మరింత బలం చేకూర్చింది.

తెలంగాణలో ప్రతిషా'త్మకంగా రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి ప్రత్యేక గుర్తింపు ఇస్తూ, దాన్ని సెపరేట్ పోలీస్ కమిషనరేట్‌గా ఏర్పాటు చేశారు. ఈ కమిషనరేట్ బాధ్యతలను సీపీ సుధీర్ బాబుకు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాబోయే కాలంలో అంతర్జాతీయ స్థాయిలో అభివ ృద్ధి చెందనున్న ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు కీలకంగా మారనున్న నేపథ్యంలో ఈ నిర?యం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇక హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు సజ్జనార్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు ఎం. రమేశ్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌కు అవినాష్ మహంతి లను పోలీస్ బాస్ లు గా ప్రభుత్వం నియమించింది. అనుభవజ్ఞులైన ఈ ఐపీఎస్ అధికారులు నగర భద్రతపై ప్రత్యేక ద ృష్టి సారించనున్నారు.

నగర విస్తరణతో పాటు ట్రాఫిక్ సమస్యలు, సైబర్ నేరాలు, అంతర్గత భద్రత సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నాలుగు కమిషనరేట్లు కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రజలకు మరింత చేరువగా పోలీస్ వ్యవస్థను తీసుకువచ్చి, వేగవంతమైన స్పందన, కఠినమైన నిఘా, సమర్థవంతమైన చట్ట అమలు లక్ష్యంగా ఈ వ్యవస్థ పనిచేయనుంది.

మొత్తంగా చూస్తే, హైదరాబాద్ చుట్టూ ఏర్పాటు చేసిన ఈ "నాలుగు సింహాలు"నగర శాంతి భద్రతలకు కవచంలా నిలవనున్నాయి. అభివ ృద్ధి దిశగా దూసుకుపోతున్న హైదరాబాద్‌కు భద్రత పరంగా ఇది ఒక కీలక మైలురాయిగా చెప్పుకోవచ్చు.

# జనవరి 2 నుంచి రెవెన్యూ సదస్సులు

రాయచోటి, డిసెంబర్ 31:

(ఉదయం ప్రతినిధి)



జనవరి 02 నుండి 09 వరకు జరగనున్న రెవెన్యూ గ్రామ సభలలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జరగనుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రీ సర్వే జరిగిన గ్రామాలలో రాజకీయ పార్టీ లోగోలు మరియు పేర్లను తీసివేసి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ గ్రామసభలలో పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు.నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ గురించి అన్ని మండలాల తాసిల్దారులకు మరియు రెవెన్యూ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశామని ఈ సందరరేగా పేర్కొన్నారు.ఈ సంవత్సరం సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు 04 నెలల కాలంలో అన్నమయ్య జిల్లాలో 15 మండలాలకు సంబంధించి 103.35 ఎకరాల 22ఏ భూ సమస్యలను పరిష్కరించామని, 22ఏ భూ సమస్యల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలోని 15 మండలాలకు సంబంధించి 51 లబ్ధిదారులకు 103.35 ఎకరాలకు సంబంధించిన 22ఏ భూములకు సంబంధించిన 31 ఎన్ఓసి లను జారీ చేశామన్నారు. జిల్లాలో 22 ఏ భూముల పరిష్కారం కోసం ఇటీవలే ప్రారంభించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 12 మండలాలకు సంబంధించి 39 లబ్ధిదారులకు గాను 73.34 ఎకరాలకు సంబంధించి ఎన్ఓసీలను జారీ చేశామన్నారు. గత నాలుగు నెలల కాలంలో రాయచోటి డివిజన్ కు సంబంధించి 04 మండలాలలో 05 మంది లబ్ధిదారులకు 13.5 ఎకరాలకు సంబంధించిన 22ఏ భూములకు సంబంధించిన 05 ఎన్ఓసి లను జారీ చేశామన్నారు. గత నాలుగు నెలల కాలంలో మదనపల్లె డివిజన్ కు సంబంధించి 06 మండలాలలో 28 మంది లబ్ధిదారులకు 53.74 ఎకరాలకు సంబంధించిన 22ఏ భూములకు సంబంధించిన 18 ఎన్ఓసి లను జారీ చేశామన్నారు. గత నాలుగు నెలల కాలంలో రాజంపేట డివిజన్ కు సంబంధించి 05 మండలాలలో 21 మంది లబ్ధిదారులకు 36.12 ఎకరాలకు సంబంధించిన 22ఏ భూములకు సంబంధించిన 08 ఎన్ఓసి లను జారీ చేశామన్నారు. 22 ఏ భూ సమస్యల పరిష్కారం కోసం అన్నమయ్య జిల్లాలో స్పెషల్ డ్రైవ్ ఇటీవలే ప్రారంభించామని సమస్యలన్నింటిని పరిష్కరించే వరకు స్పెషల్ డ్రైవర్ కొనసాగుతుందని ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షల మేరకు మదనపల్లి కేంద్రంగా ఏర్పాటైన నూతన అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివ ృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నూతన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అధికారికంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతన కలెక్టరేట్ కారంభానికి ముందు కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందరరేగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన జిల్లా కలెక్టరేట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# 18.20 లక్షల విలువైన 91 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సీఇఐఆర్ పోర్టల్ ద్వారా కరీంనగర్ కమిషనరేట్‌లో రికవరీల జోరు: ఏడాదిలో 2,056 ఫోన్ల అప్పగింత.

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను వెలికితీయడంలో సిఇఐ ఆర్ పోర్టల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ, బాధితులకు ఊరట కలిగిస్తున్నారు. బుధవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, సుమారు 18 లక్షల 20 వేల రూపాయల విలువ గల 91 రికవరీ మొబైల్ ఫోన్లను బాధితులకు స్వయంగా అందజేశారు.

?టెక్నికల్ టీమ్‌కు ప్రత్యేక ప్రశంసలు-రివార్డుల ప్రకటన:

?ఈ సందరరేగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. ఫోన్లను ట్రేస్ చేయడంలో అదుతే ప్రతిభ కనబరిచిన రూరల్ పోలీస్ స్టేషన్ టెక్నికల్ టీమ్ సభ్యులు కానిస్టేబుళ్ళు విశ్వతేజ, రాంసాయి, కీర్తనలను ప్రత్యేకంగా అభినందించారు. వీరి క ృషిని గుర్తించి వారికి త్వరలోనే రివార్డులు అందజేయాలని అధికారులకు సూచించారు.

?వార్షిక గణాంకాలు జనవరి1- డిసెంబర్ 29, 2025,

?%జజు×= జవత్‌త్మీశ్రీ జునబఱజూఎవత్ ×ఎవత్‌ఈఎ =వస్త్రఅర్‌వతీ%, పోర్టల్ ద్వారా కరీంనగర్ కమిషనరేట్ సాధించిన పురోగతిని సీపీ వివరించారు:

?మొత్తం ఫిర్యాదులు: 6,700

?గుర్తించిన ఫోన్లు: 3,939

?బాధితులకు అప్పగించినవి: 2,056 52% సక్సెస్ రేటు,

?రికవరీ ప్రక్రియలో ఉన్నవి.. 1,883

పోలీస్ ?స్టేషన్ల వారీగా ప్రతిభ

?రికవరీలలో మానకొండూర్ 75%, కరీంనగర్ రూరల్ (ల73%, అత్యుత్తమ ఫలితాలు సాధించగా, చొప్పదండి, ఇల్లందకుంట, రామడుగు పోలీస్ స్టేషన్లు 70% రికవరీతో మెరుగ్గా నిలిచాయి. కరీంనగర్ వన్ టౌన్ అత్యధికంగా 1,011 ఫోన్లను గుర్తించి రికార్డు స ృష్టించింది.

?ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు నరేష్, లక్ష్మా రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బీఆర్ఎస్‌పై కవిత "ఇయర్ ఎండింగ్ "బండలు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కల్వకుంట్ల కవిత 2025లో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారు. సస్పెండ్ చేసి ఆమెకు షాక్ ఇచ్చినా,ఆమె మాత్రం రివర్స్ షాకులు వరుసగా ఇస్తూనే ఉన్నారు. ఏడాది చివరి రోజు ఆమె ఓ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన పాడ్ కాస్ట్ లో చాలా విషయాలు చెప్పారు. అవన్నీ బీఆర్ఎస్ నేతలకు షాకిచ్చేవే..

కేటీఆర్ రాజకీయాల గురించి ఆమె నేరుగానే విమర్శలు గుప్పించారు. తానే ఎక్కువగా పార్టీకి సేవ చేశానన్నారు. కేటీఆర్ నేరుగా అమెరికా నుంచి వచ్చి పార్టీలో చేరాడని..తాను మాత్రం నా సొంతంగా 2006 లో తెలంగాణ జాగ ృతి అనే సంస్థని ఏర్పాటు చేశానని ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ తాను ఇండిపెండెంట్ గానే పాల్గొన్నానన్నారు. అధికారం చేపట్టాక పార్టీలో ఉన్న కొందరి ప్రవర్తనలో మార్పు వచ్చిందని, తనను కార్నర్ చేస్తున్నారన్న అనుమానం నాకు అప్పుడే కలిగిందన్నారు. కేటీఆర్ భార్య ఫోన్ ట్యాప్ చేయిస్తే తెలికగా తీసుకుంటారా అని కవిత ప్రశ్నించారు.

మా ఇంట్లో పని చేస్తున్న ఒకరికి ఫోన్ ట్యాపింగ్ విషయంలో %హాఖ% నోటీసులు ఇచ్చింది. నా ఫోన్, నా భర్త ఫోన్, ఇంట్లో పని చేసే వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారని నాకు అప్పుడు అర్థమైందని కవిత తెలిపారు. మహిళలు రాజకీయాల్లో ఉండడమే నేరమా అని కవిత ప్రశ్నించారు. మేము రాజకీయాల్లో ఆక్టివ్ గా ఉండడం తప్పా,

దేశ చరిత్ర తిరగేసినా దేశం కోసం కొట్లాడిన మహిళ లెవరికీ పెద్ద పదవులు రాలేదన్నారు. గతంలో కేసీఆర్ 42 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తే అందులో ఒక్క మహిళకు కూడా ఛాన్స్ ఇవ్వలేదని..ఒక్క మహిళకి కూడా ఎందుకు అవకాశం ఇవ్వలేదు అని నేను ఆరోజే కెసిఆర్ ని ప్రశ్నించానన్నారు. ఎంత మంది మహిళ ఉద్యమకారిణీలు ఎంత నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటర్వ్యూలో హరీష్ రావుపై కవితతీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన బీఆర్ఎస్ చంద్రబాబు అని తేల్చారు. కవిత ఇయర్ ఎండింగ్ ఇచ్చిన ఇంటర్వ్యూ సంచలనంగా మారింది. వచ్చే ఏడాది మరింత దూకుడుగా ఆమె బీఆర్ఎస్ పై యుద్ధం ప్రకటించంద ఖాయంగా కనిపిస్తోంది.

# రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని జిల్లాలో సరిపడినన్ని

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




మీర్దొడ్డి మండలం అల్వాల గ్రామంలోని రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

రైతులకు యాసంగి సీజన్ లో ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా పగడ్బందిగా ప్రణాళిక ప్రకారం అన్ని సెంటర్ లలో యూరియా బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నాం. మీ ప్రాంతాల్లోని వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని మీ యొక్క పాసు బుక్ తీసుకుని వచ్చి యూరియా కార్డులను తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఒక ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చెయ్యాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. కౌలు రైతులు సైతం అధైర్య పడవద్దని మీరు చేస్తున వ్యవసాయ క్షేత్ర పట్టేదార్ పాస్ బుక్ లేదా జిరాక్స్ తీసుకువస్తే యూరియా అందిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న యూరియా కొరత కథనాలను నమ్మవద్దని ప్రతి రైతుకు యూరియా అందించేలా క ృషి చేస్తున్నట్లు తెలిపారు.కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓ తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి

కొతాలం ఉదయం న్యూస్::




క్షేమంగా గమ్యం చేరడానికి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డి.ఎస్.పి భార్గవి మర్రివాడ ఆదేశాల మేరకు సి ఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభ హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వైయస్సార్ సర్కిల్ నందు రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించి ఆరు సూచనలను సి ఐ అశోక్ కుమార్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు, ప్రజలకు వివరించడం జరిగింది. హెల్మెట్ ధరించు ప్రాణాన్ని కాపాడుకో,, సీట్ బెల్ట్ ధరించు క్షేమంగా గమ్యం చేరు.,, అతివేగం- అదే చివరి ప్రయాణం,, పరిమితికి మించి ప్రయాణికులు గల వాహనాలు ఎక్కరాదు,,, అధిక లోడు రవాణా వద్దు- క్షేమంగా గమ్యం చేరడమే ముద్దు అని తెలియజేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలు నడిపితే10 వేల రూపాయలు జ రి మా న విధించబడును. జరిమాన కట్టని పక్షంలో 3 నెలలు జైలు శిక్ష తప్పదని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, పర్యవేక్షకులు భీమేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్,, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సోముల నాయక్, కానిస్టేబుల్ మద్దిలేటి మరియు విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవ్ చేస్తే వాహనం జప్తు: సీపీ సజ్జనార్ హెచ్చరిక.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



న్యూ ఇయర్ వేడుకల సందరరేగా హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతపై పోలీసు శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ మందుబాబులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. నగరవ్యాప్తంగా 120 ప్రాంతాల్లో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మద్యం తాగి పట్టుబడితే:
భారీ జరిమానా,
వాహనాల జప్తు,
జైలు శిక్ష,
డ్రైవింగ్ లైసెన్స్ రద్దు,
తప్పనిసరిగా అమలు చేస్తామని హెచ్చరించారు.

అలాగే ర్యాష్ డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ స ృష్టించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, బాధ్యతతో జరుపుకోవాలని సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రైతులకు కలిసి రాని కాలం



పంట పండించే రైతులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. విత్తనాలు మొదలుకుని, యూరియా, ఇతర క్రిమి సంహారక మందులు ఇలా అనేక చోట్ల దగాపడుతూనే ఉన్నాడు. కాలం కలిసి వస్తే గిట్టుబాటు ధరల సమస్. కాలం కసలి రాకపోతే పంటలు ఎండిపోవడంతో వచ్చే కష్టాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతల విషయంలో ఎందుకనో స్పష్టమైన విధానంలో ముందుకు రావడం లేదు. రైతుభరోసా పేరుతో బురిడీ కొట్టించడం తప్ప సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం లేదు. యూరియా కష్టాలు తీరడం లేదు. పంటలను సకాలంలో కొనడం లేదు. కొన్నా గిట్టుబాటు ధరలు చెల్లించడం లేదు. ఈ సమస్యలు ఎవరు అధికారంలోకి వచ్చినా తీరడం లేదు. 2025 సంవత్సరంలో రైతులకు పెద్దగా లాభం దక్కలేదు. కష్టపడ్డా గిట్టుబాటు ధరలు దక్కలేదు. అన్ని పంటలకు ఇదే సమస్య ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్యల కారరణంగా రైతులు ఏటా చిత్తవుతున్నారు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రైతులను, నిపుణులను కూర్చోబెట్టి చర్చించడం లేదు. ఈయేడు పత్తి, మిర్చి, వరి పంటలను అధిక వర్షాలు దెబ్బతీసాయి. వచ్చిన పంటలను అమ్ముకుందామంటే గిట్టుబాటు ధరలు రావడం లేదు. రకరరకాల కారణాలతో గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదు. పత్తిరైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. అధిక వర్షాలతో పంట దిగుబడి తగ్గిందంటే ధరల్లో కోత విధించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొదట్లో సీసీఐకి పత్తిని విక్రయించిన చాలామంది రైతులకు మద్దతు ధర లభించలేదు. తేమ పేరిట ధర తగ్గించడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. కొద్దిమంది నిల్వచేసుకుని ఇప్పుడు అమ్ముకుందామంటే సీసీఐ కోత విధించడంతో పాటు పత్తి బీబీ స్పెషల్ నుంచి మెక్‌మోడ్ కుమారిందని నెల వ్యవధిలో రూ.100కు పైగా కోత విధించారు. అయినా మద్దతు ధరకు రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గించి కొనుగోళ్లు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వానలతో ఇబ్బందులు పడి పంటను సరైన ధర వచ్చే వరకు చూసి విక్రయిద్దామంటే ఇప్పుడు నాణ్యత పేరుతో కోతలు విధిస్తున్నారని, ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు పెట్టకుండా పంటను కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏటా పత్తి రైతుకు సీజన్ ఆరంభం నుంచి తిప్పలు తప్పడం లేదు. ప్రతికూల పరిస్థితుల్లో చేతికి వచ్చిన కొద్దిపాటి పత్తిని అమ్ముకునేందుకు కష్టాలు పడాల్సివస్తోంది. మొదట్లో తేమ పేరుతో మద్దతు ధర దక్కలేదు, ఇప్పుడేమో నాణ్యత లేదంటూ సీసీఐ ధరల్లో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారు. నెల రోజుల వ్యవధిలో రూ.100కు పైగా కోత పెట్టడంపై పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. సీసీఐ రూ.8,010 మద్దతు ధర ఇస్తుండగా, గరిష్టంగా రూ.7,800 తో మాత్రమే పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉభయ రాష్ట్రాల్లో వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేపట్టారు. జిల్లా కేంద్రంలో 1 చొప్పున కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. పత్తిలో తేమ సంగతి పక్కన పెడితే పత్తిలో నాణ్యతాప్రమాణాలు తగ్గుతున్నాయని తొలుత రూ.50 కోత పెట్టి రూ.8,060 ధరతో కొనుగోళ్లు చేపట్టారు. మళ్లీ మరోమారు రూ.50 కోతపెట్టింది. ప్రస్తుతం పత్తిలో 8 శాతం తేమ ఉంటే రూ.8,010 మద్దతు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నా, గరిష్టంగా రూ.7,800 ధర మాత్రమే పెడుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. సీసీఐ నిబంధనలతో విసుగు చెందిన రైతులు నగదు ధరలకు ప్రైవేట్ వ్యాపారులకు రూ.7 వేలకే విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు తక్కువ ధరలను చూపి పత్తి కొనుగోలు చేస్తూ రైతులను ముంచుతున్నారు. సీసీఐ నిబంధనలు రైతులకు ఇబ్బందికరంగా మారడంతో దిక్కుతోచని స్థితుల్లో గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముతున్నారు.

రైతుల నుంచి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన వ్యాపారులు కపాస్ యాప్‌లో బుక్ చేసుకుని రైతుల పేరిట భూమి కాగితాలు, ఆధార్ చూపించి లాభాలు పొందుతున్నారు. వ్యాపారులకు కొనుగోలు సెంటర్ల వద్ద కొంతమంది ఆఫీసర్లు కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. సీసీఐ తీరుతో రైతులు నష్టపోతుండగా, రైతుల నుంచి కొనుగోలు చేసి వ్యాపారం చేసే దళారులు బాగుపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆంధ్రాలో 2025 సంవత్సరం మొత్తంలో రైతు పండించిన ఏ పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా రాలేదు. మిర్చి ధర సగానికి పడిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన వ్యత్యాస ధర పథకం ఏమైందో తెలియదు. పొగాకు లెటర్ ఇచ్చిన కంపెనీలు పొగాకు కొనకుండా ఎగనామం పెట్టారు. ప్రభుత్వం 6 వేలకు, 9 వేలకు కొనిపిస్తానని కేంద్రాలు తెరిచింది. ప్రభుత్వం ప్రకటించిన ధర 10 శాతం మందికి కూడా రాలేదు. అత్యధిక భాగం 3 వేలకు అమ్ముకోవాల్సి వచ్చింది. ఇంకా రైతుల దగ్గర పొగాకు ఉండిపోయింది. ఉల్లి రైతుకు కిలోకు రూపాయి కూడా రాని సందర్భాలు ఉన్నాయి, పారబోసిన సందర్భాలు ఉన్నాయి, పశువులను మేపిన సందర్భాలు ఉన్నాయి. హెక్టారుకు 50 వేలు ఎవరికి ఇచ్చారో, ఎందరికి ఇచ్చారో తెలియదు. మామిడి రైతులకు కిలో 12 రూపాయలకు కొనాలని, 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ముదరా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ముదరా 190 కోట్లు తీసుకున్న ఫ్యాక్టరీలు కుమ్మక్కై కిలో రూ.3 నుండి రూ.6 మధ్యనే కొనుగోలు చేశాయి. రైతులు రోడ్లపై పారబోయడం, చెట్లను నరికి వేయడం చూశాం. కోకో రైతులకు 11.84 కోట్ల రూపాయలు ఇచ్చారు. సగం మంది రైతులకే అందాయి. ముందుగా అమ్ముకున్న రైతులు ఉసూరుమన్నారు. పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెట్టినా ప్రైవేట్ వ్యాపారుల పెత్తనమే సాగింది. క్వింటాలు రూ.7710 మద్దతు ధర కాగా, రైతులు రూ.5000 నుండి రూ.6000 మధ్యనే అమ్ముకుంటున్నారు. టమోటా రైతులు పశువులు మేపుకున్న పరిస్థితి చూశాం. పప్పుసెనగ, మొక్కజొన్న అయినకాడికి అమ్ముకోవడం తప్ప ప్రభుత్వం ఆదుకున్నది లేదు. అరటికాయలు మార్కెట్‌కు తెచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని తోటలలో వదిలివేయడం, పశువులను మేపడం చూశాం. రైతులు కోల్పోయింది వేల కోట్లు, ప్రభుత్వం చెల్లించింది 201 కోట్లుగా తేలింది. మొత్తంగా పంట ఏదైనా కష్టం తప్పడం లేదు..నష్టం తప్పడం లేదు. పాలకులు మాత్రం మాటలతో సరిపెడుతున్నారు.

# న్యూఇయర్‌కు ముందు ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




ఈ ఏడాది చాలా వరకు ఐటీ కంపెనీలు తీవ్ర ఒడుదొడుకుల్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఇలా చాలా కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా వాయిదా వేశాయి. అయితే ఇప్పుడు దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫీ.. కీలక ప్రకటన చేసింది. ఉద్యోగుల్లో చాలా మంది లెటర్స్ పంపించింది. కొత్త సంవత్సరానికి ముందు ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. చాలా ఐటీ కంపెనీలు జీతాల పెంపును ఏప్రిల్– జూన్ త్రైమాసికంలో చేపట్టాల్సి ఉండగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దేశీయ అగ్రగామి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మాత్రమే ఉద్యోగులకు వేతనాల పెంపు అమలు చేసింది. మిగతా సంస్థలు ఇన్ఫోసిస్, టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా ఏవీ ఉద్యోగులకు జీతాలు పెంచలేదు. ఇదే సమయంలో కొన్నేమో పూర్తిగా ఈ ఆర్థిక త్రైమాసికానికి నిలిపివేశాయి. ఇంకొన్ని నవంబర్, డిసెంబర్‌లో ఇస్తామని ప్రకటించాయి.

ఇదే క్రమంలో జీతాల పెంపుపై 5 నెలలుగా వాయిదా వేస్తూ వచ్చిన ఇన్ఫోసిస్ సంస్థ ఇప్పుడు జీతాల పెంపుపై ఎట్టకేలకు స్పష్టత ఇచ్చింది. వేతనాల పెంపు చేపడుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన జీతాలు నవంబర్ 1 నుంచే అమలవుతాయని వెల్లడించింది. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులకు సదరు శాలరీ రివిజన్ లెటర్స్ అందించింది.

అయితే వేతనాల పెంపు ఉద్యోగులు అందరికీ వర్తించదని స్పష్టం చేసింది ఇన్ఫీ. 2021 అక్టోబర్ తర్వాత జూనియర్ స్థాయిలో సంస్థలో చేరిన ఉద్యోగులకు, ఇంకా 2021 అక్టోబర్ తర్వాత చేరిన మేనేజర్ స్థాయి సిబ్బందికి వేతనాల పెంపు లిస్ట్‌లో చోటు దక్కలేదు. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటిదాకా 60 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం ఉండగా.. ఈ పెంపు సుమారు 7 శాతం నుంచి 10 శాతం మధ్యలో ఉంటుందని సమాచారం.

సాధారణంగా ఐటీ కంపెనీలు జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోనే వేతనాల పెంపు అమలు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1 నుంచే పెరిగిన వేతనాలు అమల్లోకి రావాలి. టీసీఎస్ మినహా అన్ని కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం వాయిదా వేయడం గమనార్హం. విప్రోలో.. ఎక్కువ జీతాలు తీసుకుంటున్న వారికి కాకుండా.. పనితీరు బాగుండి.. తక్కువ జీతం తీసుకుంటున్న వారికి వేతనాల పెంపు ఉంటుందని రిపోర్టులు హైలైట్ చేశాయి.

రెండు సార్లు జీతాల పెంపును వాయిదా వేసిన టెక్నాలజీస్ ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ ఉద్యోగులకు వేతనాల పెంపు నిలిపివేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. అమెరికా ఐటీ దిగ్గజం అసెంచర్ కూడా ఈ సంవత్సరం.. భారత్, శ్రీలంకల్లోని తమ ఉద్యోగులు అందరికీ వేతనాల పెంపు ఉండదని.. కీలక విభాగాల్లోని ఉద్యోగులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది.

# డిమాండ్ ఆధారిత పంటల పేరుతో బురిడీ

## ఏ పంట పండించినా అందని గిట్టుబాటు

## రైతులను ఆదుకోవడంలో మాటలతో కాలయాపన







అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా డిమాండ్ ఆధారిత పంటలు పండించాలని చెప్తున్నారు. అయినా ఏ పంట పండించినా కొంటామన్న గ్యారెంటీ ఇవ్వలేదు. కర్నూలులో ఉల్లిరైతులు, చిత్తూరులో మామిడి రైతులు చిత్తయినా ఆదుకునే ప్రయత్నం చేయలేదు. మాటలతోనే సరిపుచ్చారు. గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికలో రాష్ట్రంలో ఆక్వా కల్చర్ సాగు 2 లక్షల హెక్టార్ల నుండి రాబోయే కాలంలో 5 లక్షల హెక్టార్లు పెంచాలని సూచించారు. ఆంధ్రా ఫిష్–ఆంధ్రా ఫుడ్–గుంటూరు మిర్చి తదితర బ్రాండ్లకు మంచి డిమాండ్ వస్తుందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాల దెబ్బకు రొయ్యల సాగు తీవ్రమైన సంక్షోభంలో పడిపోయింది. రొయ్యల రైతులను ఆదుకోవడానికి తీసుకున్న చర్యలు ఏమిటో ఎవరికీ అర్థం కాలేదు. గుంటూరు మిర్చి, చిత్తూరు మామిడి పల్ప్ ఎగుమతులు దిగజారిపోయాయి. దిగుమతి సుంకాలు తొలగించడంతో పత్తి రైతు దివాళాకు దారితీసింది. డిమాండ్ ఆధారిత పంటలుగా రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని, వాటికి డిమాండ్ వస్తుందని చెప్తున్నారు. ఒకవైపు ముతక బియ్యం కొనకుండా ప్రజలంతా సన్నబియ్యం అడుగుతున్నారని చెప్తున్నారు. ముతక ధాన్యాలకు ఎక్కడ నుండి డిమాండ్ వస్తుందో తెలియడం లేదు. అన్నదాతలు పంటలు మార్పిడి పాటించాలని చెప్తున్నారు. అలాంటి ప్రణాళిక ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించాలి. రైతుకు ఏ పంటకు సరైన ధర కల్పిస్తామని హామీ ఇస్తే ఆ పంట సాగు చేస్తారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు మార్కెట్ శక్తులకు అనుకూలంగా ఉన్నాయి. రైతు ఏ పంట పండించినా తిమ్మిని బమ్మిని చేయగలిగిన మార్కెట్ శక్తుల చేతిలో పెత్తనం ఉంది. సుబాబుల్ కర్ర 10 సంవత్సరాలపాటు మార్కెట్ కమిటీల అజమాయిషీలో ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించారు. 2014లో తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఆ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను ఏ జిల్లాకు ఆ జిల్లా ధర నిర్ణయించే విధానం ప్రవేశపెట్టారు. సుబాబుల్ రైతాంగం తోటలు పీకివేసుకోవాల్సి వచ్చింది. పంటలను లాభదాయకమైన ధరకు కొనడానికి గ్యారంటీ చట్టం చేయాలని డా॥స్వామినాథన్ చెప్పారు. ఆ చట్టం చేయకుండా ఎన్ని కబుర్లు చెప్పినా రైతు మార్కెట్ మాయాజాలం నుండి బయటపడలేదు. ల్గ÷తు పంటలకు విలువ పెరగాలంటే ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సిఐఏ సదస్సులో ఎంఓయులు కుదుర్చుకున్నామని, 13 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఎంఓయులు కుదుర్చుకోవడం 2000 సంవత్సరంలోనూ, 2015 లోనూ చూశాం. ఎన్ని వచ్చాయో రివ్యూ లేదు. కొత్తగా వస్తాయి అని చెప్తున్నారు. మూతపడి ఉన్న వాటి గురించి మాట్లాడటం లేదు. ఒకప్పుడు రాష్ట్రంలో చక్కెర పరిశ్రమ ప్రధానమైనదిగా ఉండేది. నేడు 29 ఫ్యాక్టరీలకుగాను 3 మాత్రమే నడుస్తున్నాయి. 2015లో చక్కెర పరిశ్రమపై వేసిన చౌదరి కమిషన్ నివేదిక బయటపెట్టలేదు. సహకార రంగంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఉండగా, మన పౌర సరఫరా శాఖ తెలంగాణ రాష్ట్రం నుండి పంచదార కొంటుంది. ప్రభుత్వం అజమాయిషీలో ఉన్న తిరుపతి దేవస్థానం కర్ణాటక నుండి చక్కెర కొంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ రంగం అన్నా, సహకార రంగం అన్నా గిట్టదు. ఫ్యాక్టరీలను ప్రైవేటు వారికి అప్పగించిన కీర్తి గడించింది. సహకార బియ్యపు మిల్లులన్నీ మూత వేయించారు. పాడి రైతులు అభివృద్ధి గురించి చెప్పారు. రాష్ట్రంలో మూతబడి ఉన్న మూడు డెయిరీలను తెరిపించే చర్యలు లేవు. ఇప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక ఫుడ్ ప్రాసెసింగ్ కారిడార్ అంటున్నారు. అవన్నీ కాగితాలకు పరిమితం కాకుండా ఉండాలి. నీటి భద్రత గురించి చెప్పారు. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన సాగునీటి పత్రంలో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు గురించి పి.పి.పి పద్ధతిలో సాగునీటి వ్యవస్థను సంస్కరిస్తామని చెప్పారు. సాగునీటి రంగంలో గేమ్ చేంజ్ అవుతుంది అని చెప్పారు. ఇవన్నీ ప్రైవేటుకు అప్పగించే చర్యలే. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటి బొట్టుకు చార్జీ వసూలు చేస్తారు. మన రాష్ట్రానికి శక్తివంతమైన ఇరిగేషన్ వ్యవస్థ ప్రభుత్వానికి ఉన్నది. దానిని వదిలేసి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం రైతులకు శ్రేయస్కరం కాదు.

తమ డిమాండ్లను నెరవేర్చుకోడానికి, తమ అనుచరులను విడిపించుకోడానికి తీవ్రవాదులు విమానలను హైజాక్ చేసిన ఘటనలు ఉన్నాయి. పెద్ద పెద్ద ఓడలు, వాణిజ్య నౌకలను కూడా హైజాక్ చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా, యూరప్ ఖండంలోని ఓ ద్వీప దేశం మాల్టాకు అని నేవీ తెలిపింది. 'భారత నౌకాదళం ఈ ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా ఉండటానికి, అంతర్జాతీయ భాగస్వాములు, స్నేహపూర్వక దేశాలతో పాటు వాణిజ్య నౌకను భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది' అని

# అరేబియా సముద్రంలో నౌక హైజాక్.. రంగంలోకి దిగిన భారత నౌకాదళం



చెందిన ఓ వాణిజ్య నౌక అరేబియాన్ సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ వచ్చింది సోమాలియా తీరం మీదుగా వెళ్తోన్న మాల్టా నౌక గురువారం రాత్రి హైజాక్‌కు గురైనట్టు మెసేజ్ యుద్ధ నౌక, ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపిన నౌకాదళం ఆరేబియా సముద్రంలో ఓ వాణిజ్య నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళం అప్రమత్తమైంది. ఐరోపా దేశం మాల్టాకు చెందిన ఎంవీ రుయెన్ వాణిజ్య నౌక... సోమాలియా తీరం మీదుగా వెళ్తుండగా హైజాక్‌కు గురయ్యింది. సముద్రపు దొంగలు చొరబడి నౌకను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో నేవీ అప్రమత్తమైంది. మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దిపింపినట్టు నేవీ శనివారం అధికారిక ప్రకటన వెల్లడించింది. 'డిసెంబరు 14న రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది.. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది' ప్రకటనలో పేర్కొంది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారని, దానిపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయంగా భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు, శనివారం తెల్లవారుజామున రుయెన్ నౌకను భారత యుద్ధనౌక విజయవతంగా అడ్డగించినట్లు నేవీ పేర్కొంది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, నిశితంగా గమనిస్తున్నామని చెప్పింది. కాగా, 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయా ణిస్తున్న నౌకలకు యూకే నేవీ హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచిం చింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది. కాగా, గత నెలలో టర్కీ నుంచి భారత్‌కు వస్తున్న ఇజ్రాయేల్ నౌకను యెమెన్‌కు చెందిన హౌతి తిరుగుబాటు దారులు ఎర్ర సముద్రంలో హైజాక్ చేశారు. ఇజ్రాయేల్‌లో అత్యంత సంపన్నుడైన అబ్రహాం రామి ఉంగర్‌కు చెందిన రే కార్ క్యారియర్స్ సంస్థ పేరుతో ఉన్న ఈ నౌకను బ్రిటన్ కంపెనీ యాజమాన్యంలో జపాన్ నిర్వహిస్తోంది. గాజాపై ఇజ్రాయేల్ దళాల దాడులను వ్యతిరేకిస్తూ హమాస్‌కు మద్దతుగా హౌతీ తిరుగుబాటు దారులు ఈ చర్యకు ప్లాపడ్డారు.



## సుకన్య సమృద్ధి ఖాతా ఫ్రీజ్ అయిందా? ఇలా యాక్టివేట్ చేసుకోండి!

పాప పేరుపై సుకన్య సమృద్ధి యోజనలో ఇన్వెస్ట్ చేస్తూ మధ్యలో ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో విఫలమయ్యారా? మీ సుకన్య సమృద్ధి యోజన ఖాతా ఫ్రీజ్ అయిందా? అయితే జరిగేది ఇదే. మళ్లీ ఎలా యాక్టివేట్ చేసుకోవాలో తెలుసా? సింపుల్ ప్రాసెస్.. తెలుసుకోండి.

ఆడ పిల్లల భవిష్యత్తు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తీసుకొచ్చింది. 10 ఏళ్ల లోపు ఆడ పిల్లల పేరుపై పెట్టుబడి పెట్టవచ్చు. వారి ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులకు ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బులు అందుకునే అవకాశం ఉంటుంది. నెల నెలా చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ స్కీమ్‌లో వడ్డీ రేటు 8 శాతం మేర అందిస్తోంది కేంద్ర ప్రభుత్వం. చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఇచ్చే వడ్డీ కన్నా ఇది ఎక్కువే. ప్రతి ఏటా కంపౌండింగ్ ప్రయోజనం ఇందులో ఉంటుంది. ఇందులో ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80సీ ప్రకారం పన్ను రాయితీ సైతం పొందవచ్చు. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి పథకం సాధారణంగా ఇది 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ కలిగి ఉంటుంది. ఏడాది రూ.250 నుంచి రూ. 1.5 లక్షల వరకు ఇందులో ఇన్వెస్ట్ చేయవచ్చు. పోస్టాఫీసులు, బ్యాంకుల్లో ఈ ఖాతా తెరవచ్చు.

అయితే, చాలా మంది సుకన్య సమృద్ధి యోజన ఖాతా తీసుకుని కొన్ని నెలలు రెగ్యులర్‌గా పేమెంట్స్ చేసినా.. ఆ తర్వాత వివిధ కారణాలతో పేమెంట్స్ చేయడంలో విఫలమవుతున్నారు. ఇలా ఇన్‌స్టాల్‌మెంట్ పేమెంట్స్ చేయడంలో విఫలమైతే ఆ ఖాతా ఫ్రీజ్ అవుతుంది. అంటే మీ ఖాతా ఇన్‌యాక్టివ్ అవుతుంది. ఇలా అంకౌంట్ ఫ్రీజ్ అయితే ఏం జరుగుతుంది? ఎలా యాక్టివేట్ చేసుకోవాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

యాక్టివేట్ చేసుకోండిలా.. మీ అకౌంట్ ఉన్న పోస్టాఫీసు లేదా బ్యాంక్ బ్రాంచుకు వెళ్లాలి. ఖాతాదారుల పేరు, అకౌంట్ నంబర్, ఎందుకు ఖాతా ఫ్రీజ్ అయ్యింది అనే కారణాలు తెలుపుతూ రాతపూర్వకంగా తమ ఖాతాను యాక్టివేట్ చేయాలంటూ వినతి పత్రం అందజేయాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించాలి. మీ ఖాతా ఎన్ని సంవత్సరాలు ఫ్రీజ్ అయితే అన్ని ఏళ్లకు రూ.50 చొప్పున పెనాల్టి చెల్లించాలి. పెనాల్టీలు, బకాయిలు చెల్లించినట్లయితే అధికారులు వాటిని పరిశీలించి మీ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీరు మళ్లీ రెగ్యులర్‌గా డిపాజిట్ చేసుకుని బెనిఫిట్స్ పొందవచ్చు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ అనేది తిరిగి యాక్టివేట్ చేసుకోవాలంటే ఖాతా ఫ్రీజ్ అయ్యి మూడేళ్లలోపు ఉండాలి. మూడేళ్ల నిర్దేశిత పీరియడ్ దాటినట్లయితే రివైవల్ చేసే అర్హతను కోల్పోతారు. ఇన్‌యా క్టివ్‌గా మారిన ఆరు నెలల లోపు ఖాతాను పునరుద్ధరించడంలో విఫలమైతే, మిగిలిన బ్యాలె న్స్ ప్రభుత్వా నికి బదిలీ చేయబడుతుంది.



## విప్రో బాటలోనే మరో ఐటీ దిగ్గజం షాకింగ్ నిర్ణయం..

భారత దిగ్గజ ఐటీ కంపెనీలు ఇటీవలి కాలంలో షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నాయి. పెరుగుతున్న ఖర్చుల నేపథ్యంలో.. దీనిని తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొద్దిరోజుల కిందట భారత ప్రముఖ ఐటీ కంపెనీ విప్రో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు అదే బాటలో పయనించింది హెచ్‌సీఎల్ టెక్నాలజీస్.



ఇంతకీ ఏం నిర్ణయం తీసుకుందంటే? దేశంలోని మూడో అతిపెద్ద ఐటీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కఠిన నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని తన కార్యాలయం ఆస్తుల్ని విక్రయించేందుకు సిద్ధమైంది. అనవసర ఖర్చుల మదింపులో భాగంగానే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నాన్- కోర్ రియల్ ఎస్టేట్ ఎస్టేట్ అసెట్స్ మానిటైజే చేసేందుకు, కార్యకలాపాల్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. కొద్ది రోజుల కిందట దిగ్గజ ఐటీ సంస్థ విప్రో కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్న సంగతి తెలిసిందే.

విప్రో.. హైదరాబాద్, బెంగళూరులోని తన రెండు ఆఫీసులకు చెందిన ఆస్తుల్ని విక్రయించాలని చూస్తోంది. ఈ ఆస్తుల విక్రయంతో వచ్చిన నగదును కార్యకలాపాల స్థిరీకరణ కోసం వినియోగించాలని భావిస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు పేర్కొన్నాయి. హైబ్రిడ్ వర్క్ మోడ్‌తో.. ఆఫీసుల అవసరం తగ్గినందునే.. వేర్వేరు నగరాల్లోని కార్యకలాపాల్ని స్థిరీకరించడం కోసం ఇలా చేస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని 14 ఎకరాల స్థలం, బెంగళూరులోని 25 ఎకరాల స్థలం విక్రయిస్తున్నట్లు సమాచారం.

ఇప్పుడు హెచ్‌సీఎల్ టెక్ కంపెనీ.. బెంగళూరు జిగానీ పారిశ్రామిక ప్రాంతంలో 27 ఎకరాల మేర విస్తరించి ఉన్న స్పెషల్ ఎకనామిక్ జోన్ క్యాంపస్ విక్రయించాలని చూస్తోంది. ఈ మొత్తం ప్రాంతం విస్తీర్ణం 1.6 మిలియన్ చదరపు అడుగులు. ఇక ఈ ప్రాపర్టీ విలువ రూ. 550 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. రోషిణీ నాడార్ నేతృత్వంలోని టెక్ వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా.. కొత్త రంగాల్లోకి కూడా ప్రవేశించాలని చూస్తోంది. కర్ణాటకలో సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీని కోసం 400 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఇంకా గతేడాది హార్డ్‌వేర్ వ్యాపారం నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కిందటి ఏడాది చెన్నైలో 6.5 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసింది.

## భారీగా పెరిగిన ఇళ్ల ధరలు..

రియల్ ఎస్టేట్ సెగ్మెంట్‌లో హైదరాబాద్ మహానగరం దూసుకెళ్తోంది. దిగ్గజ మెట్రో నగరాలతో పోటీపడుతుండటమే కాదు.. వాటికి మించిన డిమాండ్ ఇక్కడ ఉండటం గమనార్హం. ఇక ఇళ్ల ధరల విషయానికి వస్తే లో హైదరాబాద్‌లోనే రేట్లు భారీగా పెరగడం విశేషం. ముంబై, బెంగళూరు వంటివి కూడా మన వెనుకే ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం ఇళ్లకు డిమాండ్ బలంగా కొనసాగుతోంది. ఇది ధరలకు మద్దతిస్తోంది. అంటే ఇళ్ల ధరలు పెరుగుకుంటూ పోతూనే ఉన్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే.. హైదరాబాద్ నగరంలోనే ఇతర సిటీలతో పోలిస్తే ధరలు ఎక్కువగా పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో చూసుకుంటే గనుక దేశంలోని 8 ప్రధాన నగరాల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. ఇళ్ల ధరలు 10 శాతం మేర పెరిగాయి. ఈ మేరకు క్రెడాయ్, కొలియర్స్, లియాసెస్ ఫొరాస్ జాయింట్ రిపోర్ట్‌లో వెల్లడైంది. అయితే ఇతర ప్రధాన నగరాలతో చూస్తే భాగ్యనగరంలోనే రేట్లు ఎక్కువగా పెరగడం గమనార్హం. అన్నింట్లో చూసుకుంటే గనుక హైదరాబాద్ మార్కెట్లోనే కిందటేడాది ఇదే సమయంతో పోలిస్తే 19 శాతం ధరలు పెరిగాయి. ఇక్కడ ఇప్పుడు చదరపు అడుగుకు రూ. 11,040 పలుకుతుండటం విశేషం. ఇదే బెంగళూరులో చూసుకుంటే 18 శాతం మేర పెరిగాయి. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర రూ. 9471గా ఉంది. పుణెలో జులై- సెప్టెంబర్ త్రైమాసికంలో 12 శాతం పెరిగిన ఇళ్ల ధరలు.. చదరపు అడుగుకు రూ. 9014గా ఉంది. అహ్మదాబాద్‌లో 9 శాతం పెరిగింది. చదరపు అడుగు ధర రూ. 6613 కు చేరింది. ఇక చెన్నైలో 7 శాతం మేర ధరలు పెరిగి ప్రస్తుతం ఇక్కడ చదరపు అడుగు రేటు రూ. 7712 వద్ద ఉంది. దిల్లీ ప్రాంతంలో 12 శాతం ధరలు పెరగ్గా చదరపు అడుగుకు రూ. 8655 పలుకుతోంది. కోల్‌కతాలో ఇళ్ల ధరలు 12 శాతం ఎగబాకి రూ. 7406 వద్ద కొనసాగుతోంది. ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్‌లో కేవలం ఒక శాతం మాత్రమే ఇళ్ల ధరలు పెరిగాయి. అయినప్పటికీ ఇక్కడ చదరపు అడుగు ధర ఏకంగా రూ. 19,585 వద్ద ఉండటం గమనార్హం. '2023లో ఇళ్ల కొనుగోలుదారుల్లో సానుకూల సెంటిమెంట్ ఉంది. దీంతో హౌసింగ్ రిజిస్ట్రేషన్లు పెరిగిన నేపథ్యంలో.. పరోక్షంగా ఇళ్ల ధరలు పెరిగేందుకు దారితీసింది.' అని క్రెడాయ్ ప్రెసిడెంట్ బొమన్ ఇరానీ చెప్పుకొచ్చారు. భారత్‌లోని 8 ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు 10 శాతం పెరగడం.. పోటీతో కూడిన అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను ప్రతిఫలిస్తోందని కొలియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ చెప్పారు.



## ఐసీఐసీఐ బ్యాంక్ కీలక ప్రకటన..

ప్రైవేట్ రంగానికి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. రూపే క్రెడిట్ కార్డుల్ని యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ 1 నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో డిజిటల్ పేమెంట్స్ ఎక్కువైన సంగతి తెలిసిందే. ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే గతంలో ఈ యూపీఐ యాప్స్‌కు బ్యాంక్ అకౌంట్లు మాత్రమే యాడ్ చేసుకునేందుకు వెసులుబాటు ఉండేది. ఇప్పుడు క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసుకునే ఆప్షన్ వచ్చింది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు.. ఆయా అప్లికేషన్లకు తమ క్రెడిట్ కార్డుల్ని లింక్ చేసేందుకు అనుమతి ఇవ్వగా.. ఇప్పుడు



మరో దిగ్గజ బ్యాంక్ ఐసీఐసీఐ కూడా అదే బాటలో పయనించింది. తమ కస్టమర్లకు డిజిటల్ పేమెంట్స్‌ను మరింత చేరువ చేసే ఉద్దేశంతో.. తన రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ ట్రాన్సాక్షన్లతో ఇంటిగ్రేట్ చేస్తున్నామని స్పష్టం చేసింది.

ఈ ఇంటిగ్రేషన్.. ఐసీఐసీఐ బ్యాంకు కస్టమర్లకు తమ రూపే క్రెడిట్ కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు అనుసంధానం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇకపై కస్టమర్లు.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా ఆయా క్రెడిట్ కార్డులతో యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలు ఉంటుంది. ఈ రూపే కార్డుల్ని యూపీఐ యాప్స్‌కు లింక్ చేయడం ద్వారా.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసినా.. భోజనం చేసినా, వాహనాలకు ఇంధనం కొట్టించినా లేదా బిల్స్ చెల్లించినా.. ఐసీఐసీఐ బ్యాంక్ రూపే క్రెడిట్ కార్డ్ హోల్డర్లు ఇప్పుడు యూపీఐ ట్రాన్సాక్షన్ల సౌలభ్యం, సెక్యూరిటీని ఆస్వాదించవచ్చు. దీనికి అదనంగా వినియోగదారులు.. ఆఫ్‌లైన్‌లో పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్లలో కూడా సులభంగానే పేమెంట్స్ చేయొచ్చు. ఇకపై ఈ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారులు.. వారి ఖర్చులపై రివార్డు పాయింట్లను పొందొచ్చు. పలు ట్రాన్సాక్షన్లకు రూపే క్రెడిట్ కార్డుల్ని ఉపయోగించే కస్టమర్లకు ఇది అడిషనల్ బెనిఫిట్‌గా మారుతుంది. రివార్డ్ పాయింట్లను పలు ప్రయోజనాల కోసం రిడీమ్ చేసుకోవచ్చు.

## భారత సంతతి రేడియో జాకీపై హత్యాయత్నం..

ముగ్గురు ఖలిస్థానీలను దోషులుగా తేల్చిన కోర్టు దాదాపు మూడేళ్ల కిందట న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో భారత సంతతికి చెందిన రేడియ జాకీపై ఖలిస్థానీ వేర్పాటువాదులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. తమ భావజాలాన్ని వ్యతిరేకిస్తున్నాడనే అక్కసుతో ఆయనను టార్గెట్ చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయన రెండు నెలల పాటు ఆస్పత్రులో చికిత్స అనంతరం కోలుకున్నారు. ఏకంగా 350 కుట్లు పడ్డాయంటే ఎంతలా ఒంటికి గాయాలయ్యాయో అర్థం చేసుకోవచ్చు. తాజాగా, ఈ కేసులో న్యూజిలాండ్ కోర్టు ముగ్గుర్ని దోషులుగా నిర్ధారించింది.

భారత సంతతికి చెందిన రేడియో జాకీపై హత్యయత్నం కేసులో ముగ్గురు ఖలీస్థానీ తీవ్రవాదులను న్యూజిలాండ్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఖలిస్థానీ భావజాలానికి వ్యతిరేకంగా గళం విప్పిన ఆక్లాండ్ రేడియో హోస్ట్ హర్నెక్ సింగ్‌పై హత్యకు ఈ ముగ్గురూ కుట్రలు చేసినట్టు పేర్కొంది. 27 ఏళ్ల సర్వజీత్ సిద్ధూ, 44 ఏళ్ల సుఖ్‌ప్రీత్ సింగ్, అక్లాండ్‌కు మరో వ్యక్తి.. హర్నేక్‌పై దాడికి పాల్పడ్డారు. వేర్పాటువాద ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడటాన్ని తట్టుకోలేకపోయిన ఖలీస్థానీలు.. అతడ్ని హత్య చేయడానికి పూనుకున్నారు. దీంతో 2020 డిసెంబరు 23న ఇంటి వద్దే అతడిపై కత్తులతో దాడిచేశారు. విచారణ సందర్భంగా న్యాయమూర్తి మార్క్ వూల్‌ఫోర్డ్.. సమాజ రక్షణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా



బలమైన నిరోధం అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇంటి బయటే హర్నెక్ సింగ్‌పై మెరుపుదాడి చేసిన తీవ్రవాదుల బృందం.. 40 కంటే ఎక్కువ కత్తిపోట్లు పొడించింది. దాదాపు మృత్యు ముఖంలోకి వెళ్లిన అతడు కోలుకోవడానికి 350 కంటే ఎక్కువ కుట్లు, అనేక శస్త్రచికిత్సలు చేశారు.

'ఈ దాడి వెనుక మతోన్మాదం ఉంది. ... ఈ సందర్భంలో శిక్షకు భిన్నమైన విధానం అవసరం. మరింత హింస నుంచి సమాజాన్ని రక్షించడంపై దృష్టి పెట్టాలి ఇతరులను నిరోధించే బలమైన సందేశాన్ని పంపడం చాలా అవసరం' అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. మూడు కార్లతో వెంబడించిన దుండగులు.. ఇంటి దగ్గర కారు దిగుతుండగా ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తీవ్ర గాయాలైన అతడు వారి నుంచి తప్పించుకుని కారులోకి వెళ్లి లాక్ చేసి, హారన్ మోగించాడు. ఆ శబ్దానికి ఇరుగుపొరుగు వారు బయటకు రావడంతో నిందితులు అక్కడ నుంచి పరారయ్యారు.

అంతకు ముందు అవతార్ సింగ్ అనే మాజీ బాడీ బిల్డర్ కోర్టులో మాట్లాడుతూ.. అక్లాండ్‌కు చెందిన నిందితుడితో తనకు స్నేహం ఏర్పడిందని, అయితే, అతడికి మాఫియాతో సంబంధాలున్నట్టు తెలిసి 2018 నుంచి దూరం పెట్టినట్టు తెలిపాడు. హర్నెక్‌ను చంపాలని తనను అడిగితే తిరస్కరించానని అవతార్ ఫ్రెండ్ బల్జిందర్ కూడా కోర్టులో వెల్లడించాడు. డిసెంబరు 23న జస్పాల్ సింగ్ తనకు ఫోన్ చేసి.. పని పూర్తయిందని, ఇకపై రేడియోలో అతడి గొంతు వినబడదని చెప్పాడని వివరించాడు.

సిక్కు మతానికి సంబంధించిన తన అభిప్రాయాలు ఉదారవాదంతో కూడుకుని ఉంటాయని, అయితే తనపై హత్యాయత్నం చేసివారు సంప్రదాయవాద వైపు ఉన్నారని హర్నేక్ పేర్కొన్నారు. హత్యాయత్నం నేరానికి సంబంధించి సాక్ష్యాలు, ఆధారాలు బలంగా ఉండటంతో ముగ్గుర్నీ న్యాయమూర్తి దోషులుగా నిర్ధారించారు. వీరికి వచ్చే ఏడాది శిక్షలను ఖరారుచేయనున్నారు.

## తుపాకీ గురిపెట్టి తాళి కట్టించారు!

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడు.. టీచర్ కొలువులో చేరాడు. దీంతో అతడ్ని తన అల్లుడిగా చేసుకోవాలని భావించిన ఓ వ్యక్తి.. తన కుమార్తెను పెళ్లి చేసుకోవాలని కోరాడు. కానీ, అందుకు ఆ యువకుడు నిరాకరించాడు. దీంతో ఎలాగైనా తన కూతుర్నే అతడు పెళ్లి చేసుకోవాలని, మరొకరితో అతడికి పెళ్లి జరగకూడదని భావించాడు. కొందర్ని అతడు విధులు నిర్వహిస్తోన్న స్కూల్‌కు పంపి.. ఎత్తుకొచ్చి బలవంతంగా పెళ్లి చేయించిన ఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఓ యువకుడ్ని కిడ్నాప్ చేసి.. అతడికి తుపాకి గురిపెట్టి ఓ యువతి మెడలో బలవంతంగా తాళి కట్టించారు. విస్తుగొలిపే ఈ ఘటన బిహార్‌లోని వైశాలి జిల్లాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వైశాలి జిల్లా మహేయ మల్పూర్ గ్రామానికి చెందిన యువకుడు గౌతమ్ కుమార్.. ఇటీవలే బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో అర్హత సాధించాడు. అతడికి రేపురాలోని ఉత్క్రమిట్ మధ్య విద్యాలయ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం లభించింది. ఇటీవలే అతడు విధుల్లో చేరాడు. అయితే, బుధవారం మధ్యాహ్నం కారులో వచ్చిన కొందరు వ్యక్తులు.. స్కూల్ నుంచి గౌతమ్‌ను బలవంతంగా తీసుకెళ్లిపోయారు. ఈ విషయం గౌతమ్ కుటుంబసభ్యులకు తెలియడంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు తొలుత పట్టించుకోకపోవడంతో అతడి కుటుంబసభ్యులు అదే రోజు రాత్రి రోడ్డుపై నిరసనకు దిగారు. దీంతో పోలీసులు అప్రమత్తమై.. గౌతమ్ ఆచూకీ కోసం గాలించారు. గురువారం ఉదయం అతడు ఎక్కడున్నదీ గుర్తించారు. గౌతమ్‌ను రాజేశ్ రాయ్ అనే వ్యక్తి అపహరించి.. తన కుమార్తెతో బలవంతంగా పెళ్లిచేసినట్టు తేలింది. గతంలో తన కుమార్తె చాందినీని పెళ్లి చేసుకోవాల్సిందిగా తన కుమారుడ్ని కోరాడని, అందుకు తిరస్కరించడంతో భౌతికదాడికి కూడా పాల్పడినట్టు బాధిత కుటుంబం ఆరోపించింది. తుపాకీ ఎక్కుపెట్టి తనతో బలవంగా తాళి కట్టించారని గౌతమ్ వాపోయాడు. నిందితులపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తనకు ఈ పెళ్లి అసలు ఇష్టం లేదని చెప్పాడు. ఇటీవల పట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ.. ఆర్మీ ఉద్యోగికి లఖీసరాయ్ అమ్మాయితో చేసిన 'బలవంతపు పెళ్లి'ని రద్దుచేసిన విషయాన్ని గుర్తుచేశాడు. 'న్యాయమూర్తి ఎదుట ఉపాధ్యాయుడు వాంగ్మూలాన్ని రికార్డ్ చేస్తాం.. మేము అమ్మాయి బంధువులతో కూడా మాట్లాడుతున్నాం' అని పటేపూర్ పోలీస్ స్టేషన్ అదనపు ఇంఛార్జ్ హసన్ చెప్పారు.

## హెచ్ఐసీసీ ప్రారంభం

ప్రతిష్ఠాత్మక నాప్ కాన్- 2023 25వ జాతీయ సదస్సు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్ హోటల్‌లో నవంబరు 30 ప్రారంభమైంది. ఇండియన్ ఛెస్ట్ సొసైటీ, నేషనల్ కాలేజీ ఆఫ్ ఛెస్ట్ ఫిజీషియన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల సదస్సును ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, శ్వాసకు, ఆరోగ్యానికి సంబంధించిన సుదర్శన క్రియా యోగాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ ప్రారంభించారు. 'ఊపిరితిత్తుల పునరుజ్జీవం ద్వారా కొత్త జీవితం' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో సదస్సు కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ఆర్. విజయకుమార్, పద్మశ్రీ డాక్టర్ ఫారుఖీ, పద్మశ్రీ డాక్టర్ కిషన్, ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ రణ్ దీప్ గులేరియా, డాక్టర్ దీపక్ తల్వార్, డాక్టర్ గౌతమ్ భగత్, డాక్టర్ ఎస్. ఎన్ రావు మొదలైన ప్రముఖ జాతీయ శ్వాసకోశ వైద్య నిపుణులు పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్యులు మానవాళికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. సాధారణంగా మనం అంతగా పట్టించుకోని శ్వాస, అనేక లయలలో మన భావావేశాలతో సంబంధం కలిగి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. శ్వాసకు గల ప్రాధాన్యత శ్వాసకోశ వైద్యులకు తెలుసని, కేవలం వ్యాధులను నయం చేయడం మాత్రమే కాకుండా, వ్యాధులు రాకుండా నివారించే విషయంలో వారు కీలకపాత్ర పోషించాల్సి ఉందని గురుదేవ్ అభిప్రాయపడ్డారు. మన ఆలోచనలు, భావాలను మనం శ్వాసించే విధానం ఎలా ప్రభావితం చేయగలదో వివరిస్తూ... భారతీయ యోగ సాధకులు పాటించి, వివరించిన శ్వాస




ప్రక్రియలపై అధ్యయనాలు చేయాలని, సామాన్య ప్రజలు మరింత బాగా శ్వాస తీసుకునేందుకు సహాయపడాలని కోరారు. ఈ సందర్భంగా నిపుణులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.. మనం ధ్యానం చేసేటప్పుడు మన శ్వాస ఏవిధంగా మెత్తనై, దీర్ఘంగా మారుతుందో వివరించారు. 'మన రెండు నాసికా రంధ్రాల ద్వారా పీల్చుకునే గాలి ఒకే విధంగా ఉండదు' అని సూచిస్తూ ఆయన, కుడి నాసిక మన జీవక్రియకు, ఎడమ నాసిక ధ్యానానికి సంబంధించి ఉంటుందని అన్నారు. శరీరంలోని వివిధ భాగాలలో వివిధ అనుభూతులు స్థిరపడతాయని, వాటిని నియంత్రించి, చెడు భావావేశాలను తొలగించి, మంచి అనుభూతులను పెంపొందించేందుకు శ్వాస మనకు సహాయపడుతుందని శ్రీశ్రీ రవిశంకర్ వివరించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తెలంగాణ నృత్యరూపకం పేరిణి నాట్యం, పేరిణి లాస్యం ఆహుతులను అలరించాయి. కార్యక్రమానికి కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కామినేని ఆసుపత్రి శ్వాసకోశ విభాగాధిపతి డాక్టర్ శుభకర్ కంది మాట్లాడుతూ.. శ్వాసకోశ వైద్య నిపుణులను, అధ్యయన కర్తలను ఒకదగ్గరకు చేర్చేందుకు ఈ నాప్ కాన్ 2023 వేదిక ఉపయోగపడిందని తెలిపారు. 'శ్వాసకోశ విజ్ఞానంలోని సరికొత్త విషయాలను పంచుకుని, సమన్వయం ద్వారా ప్రగతి సాధించేందుకు ఉద్దేశించిన ఈ సదస్సుకు 65 దేశాల నుంచి 3000కుపైగా వైద్యులు, పరిశోధకులు హాజరయ్యారు. 108 శాస్త్ర విజ్ఞాన చర్చలు ఇక్కడ జరగనున్నాయి' అని ఆయన తెలిపారు.

## యూకేలో అదృశ్యమైన భారత విద్యార్థి కథ విషాదాంతం




విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి.. మంచి ఉద్యోగం సాధించాలని కలలుగన్న ఓ రైతు కుటుంబానికి చెందిన యువకుడు తన కల నెరవేరకుండానే ఈ లోకాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయాడు. గత నెల యూకేలో మిస్సైన భారత యువకుడు.. లండన్‌లోని థేమ్స్ నదిలో శవంగా కనిపించాడు. దీంతో తమ కుమారుడు ప్రయోజకుడైతే చూసి సంతోషపడాల్సిన తల్లిదండ్రులు తీవ్ర శోకంలో మునిగిపోయాయి. దేశం కాని దేశంలో అతడు చనిపోవడం వారికి గుండెకోత మిగిల్చింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్యకు వెళ్లి.. గత నెలలో అదృశ్యమైన భారతీయ విద్యార్థి కథ విషాదాంతమైంది. 23 ఏళ్ల మిత్ కుమార్ పటేల్ లండన్‌లోని థేమ్స్ నదిలో శవమై తేలాడు. మిత్ మృతదేహాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్‌కు చెందిన మిత్ కుమార్ పటేల్ ఉన్నత చదువుల కోసం సెప్టెంబరులో బ్రిటన్‌కు వెళ్లాడు. నవంబర్ 20 నుంచి షెఫీల్డ్ హాలమ్ యూనివర్సిటీలో చేరాల్సి ఉండగా.. అమెజాన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం కూడా సంపాదించాడు. ఈ క్రమంలో నవంబరు 17న వాకింగ్ కోసం వెళ్లిన మిత్.. ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి అతడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 21న తూర్పు లండన్ కానరీ వార్ఫ్ ప్రాంతానికి సమీపంలోని థేమ్స్ నదిలో అతడి మృతదేహాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నారు. కానీ, ఈ మృతి అనుమానా స్పదంగా లేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో మిత్‌కుమార్ బంధువులు ఆన్‌లైన్‌లో విరాళాల సేకరణ ప్రారంభించారు. మిత్ బంధువు పార్థ్ పటేల్ గతవారం గో ఫండ్‌లో విరాళాల సేకరణ ప్రారంభించగా.. ఇప్పటి వరకూ 4,500 పౌండ్లకుపైగా సమకూరాయి. గ్రామీణ ప్రాంతంలో నివసించే ఓ రైతు కుటుంబానికి చెందిన మిత్ ఉన్నత చదువుల కోసం యూకే వచ్చి నవంబరు 17న అదృశ్యమయ్యాడు.. నవంబరు 21 అతడు లండన్ కానరీ సమీపంలో శవమై కనిపించా డు.. ఇది మాకు చాలా బాధాకరం.. కాబట్టి, మేము ఆ కుటుంబానికి సహాయం చేయడానికి నిధుల సేకరణ చేయాలని నిర్ణయించుకున్నాం.. అతడి మృతదేహాన్ని కూడా భారతదేశానికి పంపాం' అని పార్థ్ అన్నారు. సేకరించిన నిధులను భారతదేశంలోని విద్యార్థి కుటుంబానికి సురక్షితంగా బదిలీ చేస్తామని చెప్పారు.

# ఒకే ఫ్రేమ్‌లో సినిమా క్రికెట్ లెజెండ్స్!



కలిసి దిగిన ఫోటో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. సినిమా, క్రికెట్ రంగాలకు చెందిన దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. "లెజండ్స్ ఇన్ వన్ ఫ్రేమ్" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

సల్మాన్ ఖాన్ స్వయంగా బైక్ నడుపుతూ ఫామ్‌హౌస్‌కు రావడం ఈ వేడుకలకు మరింత జోష్ తీసుకొచ్చింది. అలాగే చాలా రోజుల తర్వాత రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ ఒకే వేదికపై కలిసి కనిపించడంతో ఈ ఈవెంట్ మరింత ప్రత్యేకంగా మారింది. సల్మాన్, చరణ్ మధ్య ఉన్న స్నేహబంధం ఈ వేడుకలో స్పష్టంగా కని పించిందని అభిమానులు అభిప్రాయ పడు తున్నారు. మెగా ఫ్యామిలీతో సల్మాన్ ఖాన్‌కు ఉన్న సన్నిహిత సంబంధాలు మరోసారి హైలైట్ అయ్యాయి.ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' షూటింగ్ లో బిజీగా ఉన్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందు తున్న ఈ సినిమాలో చరణ్ మాస్‌కు నచ్చే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడని గ్లింప్స్, పోస్టర్ల ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన అప్‌డేట్స్ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ చేశాయి. దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది 'గేమ్ ఛేంజర్'తో నిరాశపరిచిన చరణ్ 'పెద్ది'తో పాన్ ఇండియా స్థాయిలో చరణ్ సత్తా చాటుతాడన్న నమ్మకం అభిమానుల్లో బలంగా కనిపిస్తోంది.

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ 60వ పుట్టినరోజు వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. ముంబై సమీపంలోని పన్వేల్ ఫామ్‌హౌస్‌లో నిర్వ హించిన ఈ సెలబ్రేషన్స్‌కు బాలీవుడ్, టాలీవుడ్‌తో పాటు క్రీడా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ వేడుకలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సల్మాన్ పుట్టినరోజు వేడుకల్లో చరణ్ పాల్గొనడం అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.ఈ సెలబ్రేషన్స్‌లో రామ్ చరణ్ సింపుల్ అయినా క్లాసీ లుక్‌లో అదరగొట్టారు. సాఫ్ట్ కలర్స్‌తో కూడిన క్లీన్ అవుట్‌ఫిట్‌లో నేచురల్ స్టైల్‌తో కనిపించిన చరణ్, తన స్వాగ్‌తో ఈవెంట్‌లో హైలైట్‌గా నిలిచారు.

ముఖ్యంగా సల్మాన్ ఖాన్, రామ్ చరణ్, ఎంఎస్ ధోనీ, బాబీ డియోల్



# ఒకే ఫ్రేమ్‌లో

మెగాస్టార్ చిరంజీవి హీరోగా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'. ఇందులో వెంకటేష్ స్పెషల్ క్యామియో చేశారు. ఇద్దరు అగ్ర హీరోలను ఒకే ఫ్రేమ్ లో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరిద్దరి కాంబోలో ఒక మాస్ సాంగ్ ఉంటుందని మేకర్స్ ఇది వరకే క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఈ పాటకి సంబంధించిన అప్డేట్ ను పంచుకున్నారు.

'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు థర్డ్ సింగిల్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. 'మెగా విక్టరీ మాస్' సాంగ్‌ను డిసెంబర్ 30న లాంచ్ చేయనున్నట్లు ప్రకటించారు. అంతకంటే ముందుగా ఈ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 27న రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. బిగ్గెస్ట్ సెలబ్రేషన్ సాంగ్ పాడుకోడానికి, డ్యాన్స్ చేయడానికి రెడీగా ఉండండి అనే పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఓ స్పెషల్ పోస్టర్ షేర్ చేశారు. 'మెగా విక్టరీ మాస్' సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో చిరంజీవి - వెంకటేష్ స్టైలిష్ పోజులతో ఆకట్టుకున్నారు.

ఇద్దరూ స్టెప్పులేస్తూ, బ్యాక్‌గ్రౌండ్‌లో డ్యాన్సర్లతో కలిసి పూర్తి సెలబ్రేషన్ వైబ్స్‌ను క్రియేట్ చేశారు. చిరు డెనిమ్ లుక్, గ్లాసెస్‌తో మెగా స్వాగ్ చూపించగా.. వెంకీమామ రెడ్ జాకెట్‌లో స్టన్నింగ్‌గా కనిపిస్తున్నారు. ఇందులో ఇద్దరి మాస్ అప్పీల్, స్వాగ్ పీక్స్‌లో ఉన్నాయి. వీరిద్దరూ కలిసి మెగా విక్టరీ మాస్‌తో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ని గ్రాండ్ గా స్టార్ట్ చేయబోతున్నారని ఫ్యాన్స్ ఎంతో ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

# పోస్ట్ వైరల్



మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత నవీన్ పొలిశెట్టి నటిస్తున్న తాజా చిత్రం అనగనగా ఒక రాజు ఈ సినిమాకు మారి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్నది. ఇక ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా.. జనవరి 14 న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది.

ఇందులో భాగంగా వరుస అప్డేట్స్ ఇస్తూ సినిమాపై మరింత హైప్ పెంచుతున్నారు మూవీ టీమ్. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీ నుంచి హీరో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతున్న వీడియోను షేర్ చేస్తూ.. 'జీవితం అత్యల్ప స్థాయికి చేరుకున్నప్పటికీ, రేపు మరోసారి ప్రయత్నించమని మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. మా రాజు గారు నుండి మీ సోమవారం మోటివేషన్' అని రాసుకొచ్చింది. ఇక వీడియోలో నవీన్.. 'ఎంత లో పాయింట్‌కి వెళ్లినా ఒక చిన్న హోప్ ఉండాలి. మళ్లీ నెక్స్ట్ డే లేచి ట్రై చేయాలి. ఆ హోప్ ఆ మూమెంట్‌లో నాకు ఎందుకు వచ్చిందో తెలియదు కానీ ఈరోజు దానికి ఆన్సర్ మీ అందరి ఎనర్జీ, మీ అందరి ప్రేమ, అభిమానం చూస్తుంటే దానికి వెనక్కి వెళ్లి ఆలోచిస్తే ఒకవేళ నాకు ఈరోజు మీరు చూపించిన ప్రేమ అభిమానం చూపించి మళ్లీ నా లైఫ్ రివైండ్ చేసి నువ్వు మళ్ళీ అలాగే నథింగ్ నుంచి స్టార్ చేసి మళ్లీ కష్టపడతావా అంటే నేను ఒకే అంటాను.. కాబట్టి జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా రేపు మరోసారి ప్రయత్నించండి' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ప్రతి ప్రాణిని ప్రేమిస్తారు.. గౌరవిస్తారు



శివ రాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి వంటి స్టార్‌లతో అర్జున్ జన్య తెరకెక్కించిన చిత్రం '45 ది మూవీ'. సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి నిర్మించారు. మైత్రి ద్వారా తెలుగులో జనవరి 1న ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో మేకర్స్ నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివ రాజ్ కుమార్ మాట్లాడుతూ, 'అర్జున్ జన్య అద్భుతంగా స్టోరీని నెరేట్ చేశారు. తెలుగులో మా మూవీని మైత్రి రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది. కన్నడలో ఆల్రెడీ సక్సెస్ అయింది. ఈ మూవీని చూస్తే కచ్చితంగా ప్రతీ ఒక్క ప్రాణిని ప్రేమిస్తారు, గౌరవిస్తారు.

ఎన్ని రోజులు భూమ్మీద బతుకుతామో తెలీదు.. బతికినన్ని రోజులు సంతోషంగా బతకాలని ఈ మూవీ చెబుతుంది' అని తెలిపారు. 'మ్యూజిక్ డైరెక్టర్‌గా అర్జున్‌జన్య ఎంత సక్సెస్ అయ్యారో నాకు తెలుసు. ఈ కథను నెరేట్ చేసేటప్పుడు ప్రతీ పాత్రను యాక్ట్ చేసి మరీ చూపించారు. శివన్నని ఇంత వరకు ఇలా ఎక్కడా కూడా, ఏ సినిమాలో కూడా చూడలేదు. స్క్రీన్ ప్లే పరంగా అర్జున్ అద్భుతం చేశారు. నాకు ఇంత వరకు ఎవ్వరూ ఇవ్వని పాత్రను చాలా దేరింగ్‌గా అర్జున్ నాకు ఇచ్చారు' అని ఉపేంద్ర చెప్పారు. దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ, 'ఈ మూవీలో ఓ కొత్త ప్రపంచాన్ని చూడబోతున్నారు' అని అన్నారు. నిర్మాత రమేష్ రెడ్డి మాట్లాడుతూ, 'ఈ మూవీ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ సినిమాని చూస్తే దీని విలువ తెలుస్తుంది. గరుడ పురాణం గురించి చాలా గొప్పగా చెప్పిన చిత్రమిది' అని తెలిపారు.

# పెళ్లి డేట్ ఫిక్స్

తెలుగు సినీ పరిశ్రమలో అల్లు కుటుంబానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. పద్మశ్రీ అల్లు రామలింగయ్య లెగసీతో ఆయన కుమారుడు నిర్మాత అల్లు అరవింద్ నుంచి మొదలుకొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వరకు ఈ కుటుంబం ప్రేక్షకుల మనసుల్లో బలమైన స్థానం సంపాదించింది. అదే కుటుంబానికి చెందిన అల్లు శిరీష్ కూడా తనదైన శైలిలో హీరోగా సినిమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకున్నాడు. 'గౌరవం', 'కొత్త జంట', 'శ్రీరస్తు శుభమస్తు', 'ఒక్క క్షణం' 'ఏబీసీడీ' వంటి చిత్రాలతో యువతకు దగ్గరయ్యాడు. గత కొన్నేళ్లుగా నయనికతో ప్రేమలో ఉన్న అల్లు శిరీష్, ఇరు కుటుంబాల అంగీకారంతో గత అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే.అయితే పెళ్లి తేదీ విషయాన్ని మాత్రం శిరీష్ కొంతకాలం గోప్యంగా ఉంచాడు. తాజాగా తన



వివాహ తేదీని అధికారికంగా ప్రకటిస్తూ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పాడు. 2026 మార్చి 6న నయనికని వివాహం చేసుకోబోతున్నట్లు శిరీష్ వెల్లడించాడు. ఈ శుభవార్తను చెప్పిన విధానం మాత్రం సోషల్ మీడియాలో ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. అల్లు అర్జున్ పిల్లలు అల్లు అయాన్, అల్లు అర్హలతో కలిసి ట్రెండింగ్ సాంగ్‌కు సరదాగా డాన్స్ చేస్తూ ఓ రీల్ చేశాడు శిరీష్. అదే వీడియోలో పెళ్లి తేదీని రివీల్ చేయడం నెటిజన్లను ఆకట్టుకుంది. 'బాబాయ్ సంగీత్ ఎప్పుడు?' అని అర్హ అడగ్గా, 'మనం సౌత్ ఇండియన్స్ అలాంటివి చేసుకోం' అంటూ నవ్వుతూ ఇచ్చిన సమాధానం వీడియోకి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ రీల్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే పెళ్లి ఎక్కడ జరగనుంది అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు.ఈ వివాహ తేదీకి మరో ప్రత్యేకత కూడా ఉంది. అల్లు అర్జున్, స్నేహా రెడ్డిల వివాహం 2011 మార్చి 6న జరగడం విశేషం. దాదాపు 15 ఏళ్ల తర్వాత అదే తేదీన అల్లు శిరీష్ వివాహం జరగనుండటం అల్లు కుటుంబానికి లక్కీ డేట్‌గా మారింది. ఏదేమైనా, అల్లు కుటుంబంలో చాలా సంవత్సరాల తర్వాత పెళ్లి బాజాలు మోగుతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్‌కి తల్లిగా..





స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న పీరియాడిక్ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్) ప్రస్తుతం టాలీవుడ్‌లో అత్యంత భారీ అంచనాలు ఉన్న ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. 'కేజీఎఫ్' సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తుండటం విశేషం. ఎన్టీఆర్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే సినిమాగా 'డ్రాగన్' నిలవబోతుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్ సమర్పిస్తోంది. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ టెక్నికల్ టీమ్‌తో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు.

ఈ చిత్రంలో ఎన్టీఆర్ తన పాత్ర కోసం ప్రత్యేకంగా బరువు తగ్గి, పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తున్నారని టాక్. కథ డిమాండ్ మేరకు ఆయన రెండు విభిన్న లుక్స్‌లో దర్శనమివ్వనున్నారని సమాచారం. 1969 కాలంలో చైనా, భూటాన్, భారతదేశ సరిహద్దు ప్రాంతాల నేపథ్యంలో సాగే ఈ కథలో తల్లి సెంటిమెంట్ కీలకంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ తల్లిగా సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ నటిస్తున్నట్లు తాజా సమాచారం. కాజోల్ పాత్ర ఈ సినిమాకు భావోద్వేగ బలంగా నిలవనుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. కాజోల్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించకపోవడంతో ఇది ఆమెకు టాలీవుడ్ ఎంట్రీ కానుంది. వయసు పెరగడంతో హీరోయిన్‌గా కాకుండా కథా ప్రాధాన్యమున్న పాత్రలతో కాజోల్ ఇప్పటికీ ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది.

మలయాళ నటుడు టివినో థామస్ కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఆయన పాత్ర ప్రేక్షకులకు ఊహించని సర్‌ప్రైజ్ ఇవ్వనుందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్న రవి బస్రూర్ ఇప్పటికే భారీ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సినిమాపై అంచనాలను పెంచుతున్నారు. 'డ్రాగన్'ను రెండు భాగాలుగా తెరకెక్కించే ఆలోచన కూడా ఉన్నట్లు ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. మేకర్స్ ప్రకటించిన ప్రకారం ఈ సినిమా వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.ద

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో

# అదిరిపోయే సర్‌ప్రైజ్



తెలుగు సినీ పరిశ్రమలో రా, ఇంటెన్స్ కథనాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు అజయ్ భూపతి ప్రస్తుతం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో వార్తల్లో నిలుస్తున్నారు. 'RX100'తో యువతను షేక్ చేసిన అజయ్ భూపతి, 'మహాసముద్రం'తో నిరాశపరిచి ఆ తర్వాత 'మంగళవారం'తో మళ్లీ తన మార్క్ చూపించాడు. ఇప్పుడు ఆయన దర్శకత్వంలో ఘట్టమనేని కుటుంబం నుంచి కొత్త హీరోగా జయకృష్ణ ఘట్టమనేని తెరంగేట్రం చేయబోతుండటం ఇండస్ట్రీలో భారీ చర్చకు దారితీసింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడైన జయకృష్ణ తొలి చిత్రానికే అజయ్ భూపతి లాంటి దర్శకుడు ఎంపిక కావడం అంచనాలను అమాంతం పెంచేసింది.

ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా పేరు ' శ్రీనివాస మంగాపురం '. అశ్వినీ దత్ సమర్పణలో, పి. కిరణ్ నిర్మాణంలో 'చందమామ కథలు' బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. లవ్ అండ్ మిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో, ఇంటెన్స్ న్యారేషన్‌తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని ఇప్పటికే అనౌన్స్‌మెంట్ పోస్టర్లతోనే స్పష్టమైంది. జయకృష్ణ సరసన బాలీవుడ్ బ్యూటీ రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తుండటం కూడా ఈ ప్రాజెక్ట్‌కు అదనపు ఆకర్షణగా మారింది. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీలక అప్‌డేట్ ఇటీవలే బయటకు వచ్చింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలతో పాటు పాటలను కూడా చిత్రీకరించారు.

అజయ్ భూపతి ట్వీట్‌ను గమనిస్తే, ఈ సినిమాను కేవలం ఒక లవ్ స్టోరీగా కాకుండా భావోద్వేగాలు, తీవ్రతతో నిండిన కథగా ప్రేక్షకులకు అందించబోతున్నారనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి వస్తున్న కొత్త హీరోకు ఇలాంటి పవర్‌ఫుల్ లాంచ్ ప్లాన్ చేయడం అభిమానుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపుతోంది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్ పరంగానూ భారీ అంచనాలు ఉన్నాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.